## ప్రజావాణి ఫిర్యాదులను పరిష్కరించాలి




ప్రజాపక్షం/జగిత్యాల టౌన్

తరువాయి 2 లో...


# ప్రజాపక్షం

## జిల్లా అనుబంధం

కరీంనగర్ సిరిసిల్ల పెద్దపల్లి జగిత్యాల నిర్మల్
ఆదిలాబాద్ మంచిర్యాల నిజామాబాద్ కామారెడ్డి

మంగళవారం | 21 ఏప్రిల్, 2026 | పేజీలు : 08


# నిరుపేదలకు స్వంత..
# ఇంటి కల ప్రభుత్వ లక్ష్యం

### రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

**ప్రజా పక్షం/ వేములవాడ:** నిరుపేదలకు స్వంత ఇంటి కల నెరవేర్చడమే ఇందిరమ్మ రాజ్యం లక్ష్యం అని రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ పేర్కొన్నారు. సోమవారం వేములవాడ రూరల్ మండలం వెంకటాంపల్లి, మర్రిపల్లి గ్రామాల్లో ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశ కార్యక్రమంలో రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ముఖ్యఅతిథిగా పాల్గొని లబ్ధిదారులకు గృహ ప్రవేశ శుభాకాంక్షలు తెలిపి, నూతన వస్త్రాలను అందజేశారు.ఇందిరమ్మ రాజ్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రజా ప్రభుత్వంలో ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చుతు ముందుకు పోతున్నామని తెలిపారు. ఆడతల్లులకు ఉచిత ఆర్టీసీ బస్సు ప్రయాణం, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, సన్నం బియ్యం పంపిణీ, నూతన రేషన్ కార్డులు మంజూరు, ఆరోగ్యశ్రీ 10 లక్షల పెంపు వంటి అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నామని తెలిపారు. ఎన్నికల ముందు చెప్పినట్టుగా ప్రతి పేదవానికి స్వంత ఇంటి



కల నెరవేర్చాలని లక్ష్యంతో ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయడం జరుగుతుందన్నారు .దేశంలో ఎక్కడ లేని విధంగా ఇందిరమ్మ ఇంటి నిర్మాణానికి ఐదు లక్షల మంజూరు చేయడం జరుగుతుందని పేర్కొన్నారు. గృహ ప్రవేశ సమయంలో లబ్ధిదారుల ఇంటికి వచ్చి ప్రభుత్వం తరఫున శుభాకాంక్షలు తెలియజేసినట్లు తెలిపారు. రైతుల సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం పెద్ద పీట వేస్తున్నట్లు తెలిపారు. ఒకే దశలో రైతులందరికీ రెండు లక్షల రుణమాఫీ చేశామని రైతులకు కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేశామని అన్నారు. మొన్నటి రోజు ఎకరం వరకు రైతు భరోసా పంపిణీ చేసినమని నేడు కాటారంలో జరిగే సభ ద్వారా మరోసారి రైతు భరోసా నిధులను విడుదల చేయనున్నట్లు తెలిపారు. ఇందిరామ్మ ఇల్లు నిర్మాణ లబ్ధిదారులు, మార్కెట్ కమిటీ చైర్మన్ రొండి రాజు, సీనియర్ కాంగ్రెస్ నాయకులు పార్టీ కార్యకర్తలు ప్రజలు పాల్గొన్నారు.

### అధికారంలోకి రాబోయేది..
# బిఆర్ఎస్ ప్రభుత్వమే







### పట్టణ ప్రాంతాలలో ఎస్ఐఆర్ మ్యాపింగ్
# ప్రక్రియను వేగవంతం

**ప్రజాపక్షం/నిజామాబాద్ :** పట్టణ ప్రాంతాలలో ఎస్ఐఆర్ మ్యాపింగ్ ప్రక్రియను వేగవంతం చేయాలని రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సంబంధిత ఉన్నతాధికారులతో కలిసి అన్ని జిల్లాల కలెక్టర్లు, అదనపు కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స ద్వారా సమీక్షించి సీఈఓ మాట్లాడారు. కొన్ని రాష్ట్రాల్లో ఎస్ఐఆర్ మ్యాపింగ్ 95 శాతానికి పైగా జరిగిందని తెలంగాణలోనూ వేగవంతం చేయాల్సి ఉందన్నారు. ఈఆర్ఓలు, ఏఈఆర్ఓలు మ్యాపింగ ప్రక్రియ విషయంలో సంబంధిత బూత్ లెవల్ అధికారులకు, సూపర్వైజర్లకు దిశానిర్ధేశం చేస్తూ ఉండాలన్నారు. బూత్ స్థాయిలో ఆయా రాజకీయ పార్టీల ఏజెంట్ల నియామకానికి సంబంధించి ఇప్పటికే పొలిటికల్ పార్టీల ప్రతినిధులతో సమావేశాలు నిర్వహించినందున వారి సహకారం తీసుకోవాలన్నారు. ప్రతి ప్రభుత్వ ఉద్యోగి తమ పరిధిలోని బీఎల్ఓలతో స్వయంగా మ్యాపింగ్ చేయించుకునేందుకు ఆసక్తి చూపితే మిగిలిన వారి మ్యాపింగ్ చేసేందుకు సులభతరమవుతుందన్నారు. కాగా జిల్లాలో ఎస్ఐఆర్ మ్యాపింగ్ ప్రక్రియ పురోగతిలో ఉందన్నారు. నగరపాలక సంస్థ పరిధిలోని వివిధ కారణాలతో కొంత వెనుకబడి ఉందన్నారు. అర్బన్లో 44.78 శాతం మ్యాపింగ్ జరిగిందని, ప్రత్యేక దృష్టిని కేంద్రీకరించి వారం పది రోజుల వ్యవధిలో 70 శాతం వరకు మ్యాపింగ్ పూర్తి చేయిస్తామని తెలిపారు.



# విద్యార్థుల ఆరోగ్యం, సదుపాయాలపై ప్రత్యేక శ్రద్ధ

### జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

**ప్రజాపక్షం/పెద్దపల్లి రూరల్ :** గురుకులాల్లో విద్యార్థుల ఆరోగ్యం, సదుపాయాలపై ప్రత్యేక శ్రద్ధ అవసరమని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. సోమవారం ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా నిర్వహిస్తున్న వెల్ఫేర్ వీక్ సందర్భంగా మహాత్మా జ్యోతిబా పూలే తెలంగాణ బ్యాక్ వర్డ్ క్లాసెస్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ స్కూల్, జూనియర్ కాలేజ్, పెద్దపల్లిని సందర్శించి పరిశీలించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, గురుకుల పాఠశాలల్లో పరిశుభ్రతను కచ్చితంగా పాటించాలని, వంటశాలలు, నిల్వ గదులు, తరగతి గదులు, వసతి గృహాలను నిరంతరం శుభ్రంగా ఉంచాలని సిబ్బందికి ఆదేశించారు. విద్యార్థులు ఆరోగ్యంగా ఉండేందుకు హైజీన్ ప్రమాణాలు పాటించడం అత్యంత అవసరమని పేర్కొన్నారు.వచ్చే విద్యా సంవత్సర ప్రారంభానికి ముందే అవసరమైన మరమ్మతులు పూర్తి చేయాలని, ఎలాంటి లోపాలు లేకుండా విద్యార్థులకు మెరుగైన వసతులు కల్పించేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.విద్యార్థులకు అందించే ఆహారం



నాణ్యంగా ఉండాలని, పోషకాహార ప్రమాణాలను పాటిస్తూ సరైన డైట్‌ను అమలు చేయాలని సూచించారు. ఆహార భద్రతపై ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని, వంట ప్రక్రియలో శుభ్రత, నాణ్యతపై రాజీ పడకూడదన్నారు.విద్యార్థుల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని, అవసరమైనప్పుడు వెంటనే వైద్య సేవలు అందేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. చిన్నపిల్లల విషయంలో మరింత జాగ్రత్తగా ఉండాలని సిబ్బందికి సూచించారు. పాఠశాలలో ఉన్న డ్రైనేజ్ సమస్యను పరిష్కరించేందుకు అవుట్‌లెట్‌ను త్వరితగతిన ఏర్పాటు చేసేలా మున్సిపల్ కమిషనర్‌కు ఆదేశించారు.ఈ సందర్భంగా 2026 ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షల్లో అత్యుత్తమ మార్కులు సాధించిన విద్యార్థులకు కలెక్టర్ గారు పతకాలు ప్రదానం చేశారు.కలెక్టర్ చేతుల మీదుగా పతకాలు అందుకున్నందుకు విద్యార్థులు ఆనందం వ్యక్తం చేశారు. జిల్లా పౌర సరఫరా శాఖ అధికారి శ్రీనాథ్,మున్సిపల్ కమిషనర్ వెంకటేష్,అధికారులు, పాఠశాల సిబ్బంది, పాల్గొన్నారు.

## నూతన ఇందిరమ్మ ఇల్లుకి శంకుస్థాపన

**ప్రజాపక్షం/ముత్తారం :** ఐటి శాఖ మంత్రి దుదిల్ల శ్రీధర్ బాబు ఆదేశాల మేరకు ముత్తారం మండలంలోని హరిపురం గ్రామానికి చెందిన అలువోజు లావణ్య శ్రీనివాస్,చెనవేన పుష్పలత రవీందర్ నిరుపేదలకు ఇందిరమ్మ పథకంలో ఇల్లు మంజూరు కాగా సోమవారం సర్పంచ్ మెంగని సమతతిరుపతి ఎంపిడిఓ సురేష్,ఏఈ ఎండి అంకుశావలీ ఇంద్రమ్మ నూతన గృహాలకు ముగ్గు పోసి పనులు ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ కూన తిరుపతి,వార్డు సభ్యులు చేనవేన సాయి కుమార్, ఏజ్జ లత తిరుపతి, అద్దూరి మోహన్, రామంచ స్వరూప రాజేష్,ఏగుర్ల జ్యోతి రాజు, పాల్గొన్నారు.

## డి.టి.ఎఫ్ మండల నూతన కమిటీ ఎన్నిక

**ప్రజాపక్షం/ముత్తారం :** ముత్తారం మండల కేంద్రంలో సోమవారం డి.టి.ఎఫ్ కౌన్సిల్ సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో జిల్లా నాయకులు ఎస్.కె శంషోద్దీన్,ఎన్నికల అధికారిగా రాష్ట్ర కౌన్సిలర్ డి మల్లయ్య ఎన్నికల పరిశీలికులుగా డి టి ఎఫ్ మండల శాఖ నూతన కమిటీ సమక్షంలో నూతన కమిటీని ఎన్నుకోవడం జరిగింది. నూతన మండల కమిటీ అధ్యక్షుడిగా చేగోండ రాజ్‌కుమార్, ప్రధాన కార్యదర్శి లక్ష్మణ్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ఉపాధ్యక్షులు ప్రవీణ్, వీణ, రాజేశ్వరిజిల్లా కౌన్సిలర్ గా మల్లయ్య, లక్ష్మణ్, మమత,కార్యదర్శులుగా విద్యాసాగర్, నాగేందర్, రమేష్ రెడ్డిఆడిట్ కమిటీ కన్వీనర్ గా మమత ఎన్నికయ్యారు.నూతన కమిటీ సభ్యులు జిల్లా నాయకులు ఈ సందర్భంగా మాట్లాడుతూ వృత్తి నిబద్ధత సామాజిక బాధ్యత అనే నినాదంతో పనిచేస్తూ ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో డి టి ఎఫ్ నాయకులతోపాటు ఉపాధ్యాయులు ఉన్నారు.

## ఘనంగా ఏపీ సీఎం జన్మదిన వేడుకలు



**ప్రజాపక్షం/జగిత్యాల టౌన్ :** తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు,ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి,నవ్యాంధ్రప్రదేశ్ ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు 76 జన్మదిన వేడుకలను జగిత్యాల జిల్లా కేంద్రంలోని తాహసీల్ చౌరస్తా లో టీడీపీ నాయకులు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా కేక్ కట్ చేసి వేడుకలు నిర్వహించారు.అనంతరం నాయకులు మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాలకు,పేదలకు న్యాయం జరగాలన్న,తెలంగాణ రాష్ట్రం అభివృద్ధి చెందాలన్నా తెలుగుదేశం పార్టీ తెలంగాణలో అధికారంలోకి రావాలని ఆకాక్షించారు.ఈ కార్యక్రమంలో సోమ నారాయణరెడ్డి,తుమ్మనపల్లి శ్రీనివాస్ బాబు,ఓరుగంటి భార్గవ్ రామ్ ,కొండ శ్రీధర్,అక్కినపల్లి కాశీనాథం,తదితరులు ఉన్నారు.

## ఖరీఫ్ సీజన్‌కు ఎరువుల సరఫరాలో ఎలాంటి ఆలస్యం ఉండదు

### తెలంగాణ ప్రభుత్వ వ్యవసాయ మరియు సహకార శాఖ కార్యదర్శి సురేంద్ర మోహన్



**ప్రజాపక్షం/పెద్దపల్లి :** రాబోయే ఖరీఫ్ సీజన్‌కు సంబంధించి తెలంగాణ రాష్ట్రానికి అవసరమైన యూరియా సరఫరా ఎలాంటి అంతరాయం లేకుండా ఉండేలా చర్యలు తీసుకోవాలని తెలంగాణ ప్రభుత్వ వ్యవసాయ ,సహకార శాఖ కార్యదర్శి సురేంద్ర మోహన్ సూచించారు.సోమవారం రామగుండంలోని ఆర్ఎఫ్‌సీఎల్ (RFCL)ప్లాంట్‌లో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష తో కలిసి యూరియా ఉత్పత్తి, సరఫరాపై సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ తెలంగాణకు యూరియా ప్రధాన సరఫరాదారుగా ఉన్న ఆర్ఎఫ్‌సీఎల్ ప్లాంట్ నుండి ఖరీఫ్ సీజన్‌లో ఎలాంటి ఆలస్యం లేకుండా ఎరువులు అందుబాటులో ఉండేలా ముందస్తు ప్రణాళికలు రూపొందించాలని సూచించారు. రైతులకు సమయానికి ఎరువులు అందడం అత్యంత ముఖ్యమని పేర్కొన్నారు.ఆర్ఎఫ్‌సీఎల్ ప్లాంట్ పూర్తి సామర్థ్యంతో పనిచేయడానికి తెలంగాణ ప్రభుత్వం అన్ని విధాలుగా సహకారం అందిస్తుందని కలెక్టర్ తెలిపారు. రాష్ట్ర అవసరాలను దృష్టిలో ఉంచుకుని ఉత్పత్తి, నిల్వలు, సరఫరాలో సమన్వయం పాటించాలని సూచించారు. రైతుల ప్రయోజనాల కోసం అన్ని శాఖలు సమన్వయంతో పనిచేసి ఎరువుల సరఫరాలో ఎలాంటి లోపాలు లేకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.సమీక్ష అనంతరం జిల్లా కలెక్టర్ తో కలిసి ప్లాంట్‌ను సందర్శించి, యూరియా ఉత్పత్తి ప్రక్రియను ఫీల్డ్ స్థాయిలో పరిశీలించారు. ఉత్పత్తి సామర్థ్యం, యంత్రాల పనితీరు, నిల్వలు వంటి అంశాలను పరిశీలించి అధికారులతో చర్చించారు.ఈ సమీక్ష సమావేశంలో ప్లాంట్ యూనిట్ హెడ్ జిందాల్, ప్రొడక్షన్ హెడ్ సహా, టెక్నికల్ సర్వీసెస్ హెడ్ డి. సత్యనారాయణ,తదితరులు పాల్గొన్నారు.

## బసవేశ్వర ఆశయాలతో సమాజంలో సమానత్వం సాధ్యం

### అదనపు కలెక్టర్ డి. వేణు



**ప్రజాపక్షం/పెద్దపల్లి రూరల్ :** బసవేశ్వర ఆశయాలను, ఆలోచనలను మనమందరం ఆచరిస్తే సమాజంలో సమానత్వం సాధ్యమవుతుందని అదనపు కలెక్టర్ డి. వేణు అన్నారు.సోమవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా బీసీ అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన బసవేశ్వర జయంతి వేడుకల్లో పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి, బసవేశ్వరుని చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.అనంతరంమాట్లాడుతూ బసవేశ్వరుడు సమాజంలో ఉన్న కుల వ్యవస్థ, అసమానతలు తొలగించేందుకు కృషి చేసిన గొప్ప సంస్కర్త అని తెలిపారు. "కాయకవే కైలాసం" అనే సిద్ధాంతంతో ప్రతి ఒక్కరూ కష్టపడి పనిచేయాలని, శ్రమకు గౌరవం ఇవ్వాలని బోధించారని పేర్కొన్నారు.సమాజంలో సమానత్వం, న్యాయం స్థాపన కోసం బసవేశ్వరుడు అనుభవ మంటపాన్ని ఏర్పాటు చేసి ప్రజలకు స్వేచ్ఛగా అభిప్రాయాలను వ్యక్తం చేసే వేదిక కల్పించారని తెలిపారు. మహిళలకు సమాన హక్కులు కల్పించేందుకు కృషి చేయడంతో పాటు, విద్య,ఆధ్యాత్మికత ద్వారా సమాజాన్ని ముందుకు తీసుకెళ్లాలని ఆయన సూచించారని చెప్పారు.సమాజంలోని ప్రతి వర్గం అభివృద్ధి చెందాలంటే బసవేశ్వరుని ఆలోచనలు ఎంతో అవసరమని,ఆయన చూపిన మార్గంలో నడవాలని పిలుపునిచ్చారు.జిల్లా బీసీ అభివృద్ధి అధికారి వినోద్ కుమార్, బీసీ అభివృద్ధి శాఖ అధికారులు,సిబ్బంది,ఇతర జిల్లా అధికారులు, ఉద్యోగులు,తదితరులు పాల్గొన్నారు.

## సాహితీవేత్త నర్సయ్యను అభినందించిన జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష



**ప్రజాపక్షం/పెద్దపల్లి రూరల్ :** ప్రముఖ రచయిత, వ్యాఖ్యాత తూము నర్సయ్య సాహితీ కృషికి గాను జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అభినందించారు.సోమవారం నేను మీ నాను అనే పుస్తకాన్ని రచించిన సందర్భంగా నర్సయ్య ను జిల్లా కలెక్టర్ ప్రత్యేకంగా అభినందించారు.జిల్లా స్థాయిలో జరిగే వివిధ కార్యక్రమాలకు నర్సయ్య వ్యాఖ్యాతగా వ్యవహరిస్తూ, తన వాక్చాతుర్యంతో అతిథులను, ప్రేక్షకులను మంత్రముగ్ధులను చేస్తున్నారని కలెక్టర్ కొనియాడారు.నర్సయ్య రాసిన కవితలు సామాజిక స్పృహను,మానవ విలువలను, ప్రకృతి సౌందర్యాన్ని, ప్రేమానురాగాలను ప్రతిబింబిస్తున్నాయని,క్లిష్టమైన భావాలను సైతం సామాన్యులకు అర్థమయ్యేలా సరళమైన పదాలతో వ్యక్తీకరించడం నర్సయ్య ప్రత్యేకత అని, వారి కవితలు పాఠకులను ఆలోచింపజేస్తాయని కలెక్టర్ ఆశాభావం వ్యక్తం చేశారు.నేను మీ నాను అనే పుస్తకాన్ని రచించిన సందర్భంగా నర్సయ్య కు జిల్లా కలెక్టర్ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలుపుతూ,భవిష్యత్తులో ఆయన మరిన్ని కవితా సంపుటాలను వెలువరించాలని, సాహితీ రంగంలో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని కలెక్టర్ ఆకాంక్షించారు.

## జగిత్యాలకు జైత్ర యాత్రకు బయలుదేరిన వ్యాళ్ల హరీష్ రెడ్డి బలగం

### బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు హరీష్ రెడ్డి



**ప్రజాపక్షం/పెద్దపల్లి :** జగిత్యాల జైత్ర యాత్రకు పెద్దపల్లి జిల్లా రామగుండం నియోజకవర్గం నుంచి బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు వ్యాళ్ల హరీష్ రెడ్డి బలగం పెద్ద ఎత్తున తరలి వెళ్లారు. గోదావరిఖని పట్టణ చౌరస్తా వద్ద గులాబీ పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున సమీకరించారు.అనంతరం పార్టీ నినాదాలతో హోరెత్తించారు. జైత్ర యాత్రకు బయలుదేరే వాహనాల శ్రేణిని పార్టీ జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు వ్యాళ్ల హరీష్ రెడ్డి మాట్లాడుతూజగిత్యాల లో జరిగే కేసిఆర్ ప్రజా ఆశీర్వాద సభకు వేలాదిమందిగా రామగుండం నుంచి తరలి వెళ్తున్నామని అన్నారు. అయితే ఈ సభ ద్వారా గులాబీ బాస్ రాష్ట్ర ప్రజలకు భరోసా ఇవ్వనున్నారని ఆయన పేర్కొన్నారు.గులాబీ పార్టీ నాయకులు, కార్యకర్తలు అలాగే వి.హెచ్.ఆర్ ఫౌండేషన్ సభ్యులు వేలాది మందిగా ప్రత్యేక వాహనాల ద్వారా సభకు వెళ్తున్నామన్నారు. 40 ఏళ్లుగా కాంగ్రెస్ పార్టీలో తనదైన ముద్ర వేసుకున్న మాజీ మంత్రి జీవన్ రెడ్డి కాంగ్రెస్ పార్టీలో తనకు సముచిత న్యాయం జరగకపోవడంతో కేసీఆర్ సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరుతున్నారని అన్నారు. సీఎం రేవంత్ రెడ్డి రాష్ట్రంలో ప్రజా వ్యతిరేక విధానాలు, రైతు వ్యతిరేక విధానాలు అవలంబిస్తున్నాడని పేర్కొన్నారు.

## ప్రజావాణి ఫిర్యాదులను పరిష్కరించాలి

(మొదటి పేజీ తరువాయి)

ప్రజావాణి అర్జీల పై సమగ్ర విచారణ జరిపి సమస్యలను త్వరగా పరిష్కరించాలని అధికారులను జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్ అదేశించారు.సోమవారం కలెక్టరేట్ ఆడిటోరియంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి ఫిర్యాదులు,వినతులను అదనపు కలెక్టర్,ఆర్డీఓలతో కలిసి కలెక్టర్ స్వీకరించి మాట్లాడారు.పలు సమస్యల పరిష్కారం కోరుతూ జిల్లా కేంద్రంతో పాటు జిల్లాలోని పలు మండలాల నుండి ప్రజలు సమస్యలు విన్నవించుకోడానికి ప్రజావాణికి వస్తారని, అధికారులు వారి శాఖల వారిగా స్వీకరించిన ఫిర్యాదులపై సానుకూలంగా వ్యవహరించడంతో పాటు సమస్యల పై సమగ్ర విచారణ చేపట్టి పరిష్కారానికి చొరవ చూపాలని అన్నారు. అర్జీలను ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ పెండింగ్ లో ఉంచకుండా పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. సోమవారం ప్రజావాణి కార్యక్రమానికి మొత్తం 63 ఫిర్యాదులు, వినతులు వచ్చాయని, వాటిని వెంటనే సంబంధిత అధికారులను పరిష్కరించే విధంగా తగు చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ లత,స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ రాజ గౌడ్, కోరుట్ల, మెట్పెల్లి ఆర్డీవోలు జీవాకర్ రెడ్డి, నరసింహా రావు,తదితరులు ఉన్నారు.

## కల్వచర్ల గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల శంకుస్థాపన

**ప్రజాపక్షం/రామగిరి :** కల్వచర్ల గ్రామంలో పేదల సొంత ఇంటి కలను సాకారం చేసే దిశగా రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ఇందిరమ్మ ఇళ్ల పథకంలో భాగంగా భూమి పూజ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమం మంత్రి శ్రీధర్ బాబు సహకారంతో జరుగడం గ్రామ ప్రజల్లో ఆనందాన్ని నింపింది.ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ పేదల జీవన ప్రమాణాలను మెరుగుపరచడంలో మంత్రి శ్రీధర్ బాబు పాత్ర ఎంతో గొప్పదని కొనియాడారు.ఎన్నో సంవత్సరాలుగా సొంత ఇంటి కోసం ఎదురుచూస్తున్న పేదలకు ఈ పథకం ద్వారా నిజమైన ఆశ వెలిగిందన్నారు.లబ్ధిదారులు తమ ఆనందాన్ని వ్యక్తం చేస్తూ, "మాకు ఇల్లు అనేది ఒక కల మాత్రమే. కానీ మంత్రి సహకారంతో ఆ కల నిజమైంది. మా కుటుంబానికి ఇది ఒక కొత్త జీవితానికి ప్రారంభం" అని హర్షం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో కల్వచర్ల గ్రామ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ కార్యక్రమాలు పేదల జీవితాల్లో మార్పు తీసుకొస్తున్నాయని గ్రామస్తులు అభిప్రాయం వ్యక్తం చేశారు.

## ఓపెన్ స్కూల్ 10వ తరగతి, ఇంటర్ పరీక్షలు ప్రశాంతం

**ప్రజాపక్షం/పెద్దపల్లి రూరల్ :** జిల్లాలో ఓపెన్ స్కూల్10వ తరగతి, ఇంటర్మీడియట్ పరీక్షలు ప్రశాంతంగా జరిగాయని జిల్లా విద్యా శాఖ అధికారి జి. శారద సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు.జిల్లాలో ఓపెన్ పదో తరగతి పరీక్షలు జరిగాయని, ఈ పరీక్షకు (972) మంది హాజరు కావాల్సి ఉండగా, (883) మంది హాజరు కాగా,(89) మంది విద్యార్థులు గైర్హాజరు అయ్యారని, (90.84%) హాజరు శాతం నమోదు కావడం జరిగింది అని, ఇంటర్మీడియట్ పరీక్షకు (1542) మంది హాజరు కావాల్సి ఉండగా (1402) మంది హాజరు కాగా,(140) మంది విద్యార్థులు గైర్హాజరు అయ్యారని, (90.63%)నమోదు కావడం జరిగిందని ఇట్టి పరీక్షకు సంబంధించి ఎలాంటి మాల్ ప్రాక్టీస్ కేసులు నమోదు కాలేదని జిల్లా విద్యాశాఖాధికారి ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## మోడల్ స్కూల్‌లో మధ్యాహ్న భోజన పరిశీలన

**ప్రజాపక్షం/ముత్తారం :** పెద్దపల్లి జిల్లా ముత్తారం మండలం దర్యపూర్ ఆదర్శ పాఠశాలను సర్పంచ్ రాపెల్లి రాజయ్య,ఎంపీడీఓ సురేష్, పంచాయతీ కార్యదర్శి సంధ్య సోమవారం సందర్శించారు.ఈ సందర్భంగా పాఠశాలలో విద్యార్థులకు అందిస్తున్న మధ్యాహ్న భోజన నాణ్యతను వారు క్షుణ్ణంగా పరిశీలించారు.ఈ సందర్భంగా వారు వంట గదిని తనిఖీ చేసి,వంటకాలు రుచికరంగా ఉన్నాయా లేదా అని అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులకు ప్రభుత్వం నిర్ణయించిన మెనూ ప్రకారం పౌష్టికాహారాన్ని అందించాలని వంట ఏజెన్సీ వారికి సూచించారు.పాఠశాల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, తాగు నీటి సౌకర్యం నిరంతరం అందుబాటులో ఉండేలా చూడాలని అధికారులను ఆదేశించారు.విద్యార్థుల ఆరోగ్యం పట్ల రాజీ పడకూడదని ఈ సందర్భంగా వారు పేర్కొన్నారు. మోడల్ పాఠశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సంతోష్ కుమార్ కేసరి,ఉప సర్పంచ్ తో పాటు పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

## బాధితులకు సత్వర న్యాయం జరిగేలా చర్యలు

జిల్లా ఎస్పి అశోక్ కుమార్



**ప్రజాపక్షం/జగిత్యాల టౌన్ :** బాధితులకు సత్వర న్యాయం అందించేందుకు గ్రివెన్సు డే కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు జగిత్యాల జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ పేర్కొన్నారు. ప్రతి సోమవారం ప్రజల సౌకర్యార్థం నిర్వహించే గ్రీవెన్స్ డే లో బాగంగా జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఆరుగురు అర్జీదారులతో ఎస్పీ నేరుగా మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు.సంబంధిత అధికారులతో ఫోన్ లో మాట్లాడి ఫిర్యాదులపై తక్షణ చర్యలు తీసుకొని బాధితులకు న్యాయం చేయాలని ఆదేశించారు.ప్రజలకు పోలీస్ శాఖను మరింత చేరువ చేయడం లక్ష్యంగా ప్రజా సమస్యలను పరిష్కరించే విధంగా కృషి చేస్తున్నామని అన్నారు.పోలీస్ స్టేషన్ కి వచ్చిన ఫిర్యాదుదారులతో మర్యాదగా మాట్లాడి వినతులు స్వీకరించి సంబంధిత ఫిర్యాదులపై క్షేత్ర స్థాయిలో పరిశీలించి వేగంగా స్పందించి బాధితులకు న్యాయం జరిగే విధంగా చూడడం జరుగుతోందని తెలిపారు.ఈ కార్యక్రమంలో పోలీస్ అధికారులు ఉన్నారు.

## జగిత్యాల జైత్రయాత్రకు బయలుదేరిన బిఆర్ఎస్ శ్రేణులు



**ప్రజాపక్షం /మల్లాపూర్:** జగిత్యాల జిల్లా కేంద్రంలో సోమవారం జరుగుతున్న జగిత్యాల జైత్రయాత్ర భారీ బహిరంగ సభకు మండలం నుండి బిఆర్ఎస్ శ్రేణులు పెద్ద ఎత్తున తరలి వెళ్లారు. తరలి వెళ్లిన వారిలో పార్టీ మండల అధ్యక్షుడు తోట శ్రీనివాస్, మాజీ ఏఎంసీ చైర్మన్ కదుర్క నరసయ్య, మాజీ జెడ్పిటిసి సంధి రెడ్డి శ్రీనివాస్ రెడ్డి, సర్పంచులు చిట్యాల లక్ష్మణ్, తోట మాధురి రాజారెడ్డి, లకావత్ కాంతి జవహర్లాల్, సయ్యద్ సాయిదాబి హైదర్, సీనియర్ నాయకులు డీలర్ మల్లయ్య ఏనుగు రాంరెడ్డి, బైరి రవికుమార్, వివిధ గ్రామాల టిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు ,ఉన్నారు.

## ఆలూరు పాఠశాలలో బడిబాట

**ప్రజాపక్షం/రాయికల్ :** మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల లో సోమవారం బడిబాట కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో భాగంగా గ్రామ 6 వ వార్డు మెంబర్ ద్యావన పెల్లి స్వాతి తమ ఇద్దరు కూతుర్లు సాత్విక,రిత్విక లను ప్రైవేట్ పాఠశాల నుండి తీసి ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో చేర్పించి అందరికీ ఆదర్శంగా నిలిచారు.ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ నల్లాల స్వామి మాట్లాడుతూ అందరికి ఆదర్శంగా అన్ని వసతులు వున్న ప్రభుత్వ పాఠశాలలో మొన్న ఉప సర్పంచ్,ఈ రోజు వార్డు మెంబర్ తమ పిల్లలను అడ్మిషన్ తీసుకొని చేర్చడం అభినందనీయమని అలగే మిగతా తల్లిదండ్రులు కూడా తమ పిల్లలను ప్రైవేట్ స్కూల్ కి పంపకుండా ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని తెలిపారు.

# జీవన్ రెడ్డి చేరికతో బిఆర్ఎస్‌లో ముసలం

జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్



**ప్రజాపక్షం/జగిత్యాల టౌన్ :** జీవన్ రెడ్డి చేరికతో బిఆర్ఎస్ లో ముసలం ప్రారంభమవుతుందని జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్ ఆరోపించారు. జిల్లా కేంద్రంలోని మోతె పార్టీ కార్యాలయంలో సోమవారం ఎమ్మెల్యే విలేకరుల సమావేశం నిర్వహించి మాట్లాడారు.జీవన్ రెడ్డి చేరికను మాజీ మంత్రి హరీష్ రావు వ్యతిరేఖి స్తున్నారన్నారు.జగిత్యాలలో కేసీఆర్ సభ కు హరీష్ రావు రాకుండా రహస్యంగా ఢిల్లీకి ఎందుకు వెలుతున్నారో ప్రజలు సమాధానం చెప్పాలన్నారు. జీవన్ రెడ్డి చేరిక పైన హరీష్ రావు అసంత్రుప్తిలో ఉన్నారన్నారు.జీవన్ రెడ్డి ది ఐరన్ లెగ్ అనిరానున్న రోజుల్లో బీఆర్ఎస్ లో చీలిక వచ్చే ఛాన్స్ ఉందని పార్టీ శ్రేణుల్లో అపుడే చర్చ మొదలైందన్నారు. గతంలో జీవన్ రెడ్డి రేవంత్ కావాలి కేసీఆర్ పోవాలని,.ఒక మాసం నుండి రేవంత్ పోవాలి కేసీఆర్ రావాలి అని అంటున్నారన్నారు.ఇవి పూర్తిగా ప్యాకేజీ మాటలు ఇలాంటి మాటలు సీనియర్ రాజకీయం అనుభవం ఉండి మాట్లాడటం విడ్డూరం గా ఉంది అన్నారు. ఈ కార్యక్రమంలో DCC అధ్యక్షులు గాజంగి నందయ్య,మున్సిపల్ చైర్మన్ సమిండ్ల వాణి శ్రీనివాస్,TPCC సెక్రటరీ బండ శంకర్,పట్టణ అధ్యక్షులు కొత్త మోహన్,మైనార్టీ అధ్యక్షులు మన్సూర్, AMC ఛైర్మెన్ గడ్డంనారాయణరెడ్డి,సీనియర్ నాయకులు దామోదర్ రావు,గట్టు సతీష్,అబ్దుల్ ఖాదర్ ముజాహిద్,నక్కల రవీందర్ రెడ్డి,గోలి శ్రీనివాస్,జిల్లా యూత్ అధ్యక్షులు బీరం రాజేష్,కత్రోజ్ గిరి,శరత్ రావు, ముకేష్ ఖన్నా,కౌన్సిలర్ లు,నాయకులు, పాల్గొన్నారు.

# రైతులకు ఇబ్బంది కలగకుండా ధాన్యం కొనుగోళ్లు జరగాలి



**ప్రజాపక్షం /పెగడపల్లి :** మండల కేంద్రంలోని జ్యోతి మండల సమాఖ్య కార్యాలయంలో రబీ సీజన్‌కు సంబంధించి సెర్ప్ జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేయబోయే వరిధాన్యం కొనుగోలు కేంద్రాల కమిటీ సభ్యులు, బుక్స్ కీపర్లు, సి.ఆర్.పి లకు సోమవారం ప్రత్యేక శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఏడీఆర్డీఓ పెరుమాళ్ళ సునీత హాజరయ్యారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ధాన్యం కొనుగోలు ప్రక్రియలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని, కొనుగోళ్లలో ఆలస్యం కాకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులను, సిబ్బందిని ఆదేశించారు. ముఖ్యంగా, వరి పండించిన ప్రతి రైతుకు ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధర లభించేలా చూడాలని వారు పేర్కొన్నారు. ధాన్యం తూకం వేసి మిల్లుకు పంపించిన వెంటనే రైతులకు చెల్లింపులు జరగాలి. ఇది సాధ్యం కావాలంటే ట్యాబ్ లో OPMS డేటాను ఎప్పటికప్పుడు, అంటే ఏ రోజుకు ఆ రోజే పూర్తి చేయాలి అని సిబ్బందికి దిశానిర్దేశం చేశారు. రికార్డుల నిర్వహణలో నిర్లక్ష్యం వహించకూడదని వారు స్పష్టం చేశారు. ఈ శిక్షణా కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ శ్రీ బుర్ర రాములు గౌడ్, జిల్లా కార్యాలయ ఏపీఎం త్రివేణి, ఏపీఎం అంబాల రవివర్మ, సీసీలు జి తిరుపతి, ఓ స్వామి, ఎం శశికుమార్, యేసుమణి,మండల సమాఖ్య కార్యదర్శి మమత, కోశాధికారి కవితతో పాటు 12 ధాన్యం కొనుగోలు కేంద్రాలకు చెందిన బుక్స్ కీపర్లు, సీఆర్‌పీలు,కమిటీ సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# కేంబ్రిడ్జ్ స్కూల్ పేరుతో నిర్వహిస్తున్న పాఠశాల సీజ్



**ప్రజాపక్షం/రాయికల్ :** రాయికల్ పట్టణంలో "కేంబ్రిడ్జ్ స్కూల్ పేరుతో నిర్వహిస్తున్న పాఠశాల"పై మండల విద్యా శాఖ అధికారులు కఠిన చర్యలు తీసుకొని ఆ పాఠశాలను సోమవారం మూసివేశారు. గుర్తింపు లేకుండా చిన్నారులకు విద్యాబోధన నిర్వహిస్తున్నట్లు తెలిసి ఈ చర్యలు చేపట్టినట్లు అధికారులు తెలిపారు.వివరాల్లోకి వెళ్తే, గత విద్యా సంవత్సరం వరకు రాయికల్‌లో నిర్వహించబడిన కేంబ్రిడ్జ్ స్కూల్ ప్రస్తుత విద్యాసంవత్సరానికి రామాజీపేట్ గ్రామంలో అధికారిక గుర్తింపుతో కొనసాగుతోంది. అయితే అదే పాఠశాల పాత భవనాన్ని ఉపయోగించి రాయికల్‌లో మళ్లీ "కేంబ్రిడ్జ్ స్కూల్ పేరుతో నిర్వహిస్తున్న పాఠశాల"గా కొంతమంది నిర్వాహకులు అనధికారంగా తరగతులు నిర్వహిస్తున్నట్లు విద్యాశాఖ దృష్టికి వచ్చింది.ఈ పాఠశాలలో సుమారు 25 మంది నర్సరీ, ఎల్ కేజీ, యూకేజీ తరగతుల విద్యార్థులతో బోధన జరుగుతున్నట్లు పరిశీలనలో తేలింది. సరైన అనుమతులు, గుర్తింపు లేకుండా పాఠశాల నడపడం విద్యా నియమావళికి విరుద్ధమని అధికారులు పేర్కొన్నారు.ఈ నేపథ్యంలో మండల విద్యాధికారి ఆధ్వర్యంలో అధికారులు పాఠశాలను తనిఖీ చేసి, తక్షణమే మూసివేయాలని ఆదేశించారు. అనంతరం ఆ పాఠశాల కార్యకలాపాలను నిలిపివేయించి, చిన్నారుల భద్రత, విద్యా ప్రమాణాలను దృష్టిలో ఉంచుకొని ఈ చర్యలు తీసుకున్నట్లు తెలిపారు.మండల విద్యాధికారి మాట్లాడుతూ, గుర్తింపు లేని పాఠశాలలు నిర్వహించడం చట్టవిరుద్ధమని, ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. తల్లిదండ్రులు తమ పిల్లలను గుర్తింపు పొందిన పాఠశాలల్లోనే చేర్పించి, వారి భవిష్యత్తును సురక్షితం చేయాలని సూచించారు.విద్యా ప్రమాణాలను కాపాడటంతో పాటు, చిన్నారుల విద్యలో ఎలాంటి లోపాలు రాకుండా ఉండేందుకు విద్యాశాఖ ఎప్పటికప్పుడు పర్యవేక్షణ కొనసాగిస్తుందని అధికారులు తెలిపారు.

# అల్లీపూర్ గురుకుల పాఠశాలను సందర్శించిన సిఇఒ



**ప్రజాపక్షం/రాయికల్ :** 99 ప్రజల పాలనప్రగతి ప్రణాళిక'లో భాగంగా అల్లీపూర్ గ్రామంలో మహాత్మా జ్యోతిబా పూలే తెలంగాణ బీ.సీ సంక్షేమ గురుకుల(బాలుర) పాఠశాలను సీఈఓ గౌతమ్‌రెడ్డి సోమవారం సందర్శించారు.ఈ సందర్భంగా విద్యార్థులకు అందిస్తున్న భోజన సౌకర్యాలను, వంట సామాగ్రి నాణ్యతను,శౌచాలయం ఆయన పరిశీలించారు.విద్యార్థులకు నాణ్యమైన ఆహారం అందించాలని సిబ్బందికి సూచించారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో చిరంజీవి,గ్రామ ఇన్‌ఛార్జ్ సెక్రెటరీ శ్రీహరి,8వ వార్డ్ మెంబెర్ అనుమల్ల రాజ్‌కుమార్,కారోబార్ రాజేందర్,మహాత్మ జ్యోతి పూలే ప్రిన్సిపాల్ స్వప్నకుమారి,అసిస్టెంట్ ప్రిన్సిపల్ గంగ ప్రసాద్,డిప్యూటీ వార్డెన్ కిషోర్,హెల్త్ సూపర్వైజర్ నరేష్ చారి, పాల్గొన్నారు.

## కాటారం కాంగ్రెస్ బహిరంగ సభకు పోటెత్తిన జనసందోహం

- ముత్తారం నుండి భారీగా తరలిన కాంగ్రెస్ శ్రేణులు



**ప్రజాపక్షం/ముత్తారం :** జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండల కేంద్రంలో నిర్వహించిన కాంగ్రెస్ పార్టీ భారీ బహిరంగ సభకు పార్టీ శ్రేణులు,అభిమానులు భారీ ఎత్తున తరలివచ్చారు.ఈ సభను విజయవంతం చేసేందుకు ముత్తారం మండలం నుండి కాంగ్రెస్ కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలివెళ్లారు.ముత్తారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బాలాజీ,జిల్లా ఉపాధ్యక్షుడు సదానందం, మాజీ జెడ్పిటిసి నాగినేని జగన్ మోహన్ రావు తోపాటు వివిధ గ్రామాల సర్పంచులు ముఖ్య నాయకుల ఆధ్వర్యంలో వందలాది మంది కార్యకర్తలు వాహనాల్లో ర్యాలీగా బయలుదేరి కాటారం చేరుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ పట్ల ప్రజల్లో ఉన్న నమ్మకానికి ఈ సభే నిదర్శనమని,రాబోయే రోజుల్లో పార్టీని మరింత బలోపేతం చేస్తామని ధీమా వ్యక్తం చేశారు. కాంగ్రెస్ దండుగా తరలివచ్చిన కార్యకర్తలతో కాటారం పరిసర ప్రాంతాలన్నీ హస్తం నినాదాలతో హోరెత్తాయి.

## జగిత్యాల ప్రజా ఆశీర్వాద సభకు భారీగా తరలిన గులాబీ శ్రేణులు



**ప్రజాపక్షం/ముత్తారం :** జగిత్యాల జిల్లా కేంద్రంలో సోమవారం నిర్వహించి బీఆర్ఎస్ పార్టీ భారీ బహిరంగ సభ,ప్రజా ఆశీర్వాద సభకి ముత్తారం మండలం నుండి బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు పోతుపెద్ది కిషన్ రెడ్డి,మాజీ వైస్ ఎంపీపీ జక్కుల ముత్తయ్య, చంద్రమౌళి,మాజీ వైస్ ఎంపీపీ రవీందర్ రావు,మాజీ సింగిల్ విండో చైర్మన్ గుజ్జుల రాజిరెడ్డి తో పాటు తదితరులు ఆధ్వర్యంలో పార్టీ శ్రేణులు భారీ ఎత్తున తరలివెళ్లారు. పార్టీ అధినేత కేసీఆర్ ముఖ్య అతిథిగా హాజరవుతున్న ఈ సభను విజయవంతం చేసేందుకు స్థానిక నాయకులు,కార్యకర్తలు ఉత్సాహంగా బయలుదేరారు. ముత్తారం మండలం నుండి తరలివెళ్తున్న వాహనాలు పార్టీ జెండాలు,ఫ్లెక్సీలతో గులాబీమయంగా మారాయి.బీఆర్ఎస్ నాయకులు తమ కార్యకర్తలతో కలిసి పెద్ద సంఖ్యలో తరలివెళ్లారు.

## ప్రజావాణి ఫిర్యాదులను త్వరగా పరిష్కరించాలి

జగిత్యాల జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్

**ప్రజాపక్షం/జగిత్యాల టౌన్ :** ప్రజావాణి అర్జీల పై సమగ్ర విచారణ జరిపి సమస్యలను త్వరగా పరిష్కరించాలని అధికారులను జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్ అదేశించారు.సోమవారం కలెక్టరేట్ ఆడిటోరియంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి ఫిర్యాదులు,వినతులను అదనపుకలెక్టర్,ఆర్డీఓలతో కలిసి కలెక్టర్ స్వీకరించి మాట్లాడారు.పలు సమస్యల పరిష్కారం కోరుతూ జిల్లా కేంద్రంతో పాటు జిల్లాలోని పలు మండలాల నుండి ప్రజలు సమస్యలు విన్నవించుకోడానికి ప్రజావాణికి వస్తారని, అధికారులు వారి శాఖల వారిగా స్వీకరించిన ఫిర్యాదులపై సానుకూలంగా వ్యవహరించడంతో పాటు సమస్యల పై సమగ్ర విచారణ చేపట్టి పరిష్కారానికి చొరవ చూపాలని అన్నారు. అర్జీలను ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ పెండింగ్ లో ఉంచకుండా పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. సోమవారం ప్రజావాణి కార్యక్రమానికి మొత్తం 63 ఫిర్యాదులు, వినతులు వచ్చాయని, వాటిని వెంటనే సంబంధిత అధికారులను పరిష్కరించే విధంగా తగు చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ లత,స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ రాజ గౌడ్, కోరుట్ల, మెట్‌పెల్లి ఆర్డీవోలు జీవాకర్ రెడ్డి,

## నూతన తహసీల్దార్‌గా సయ్యద్ నిజాముద్దీన్ బాధ్యతల స్వీకరణ



ప్రజాపక్షం /పెగడపల్లి : పెగడపల్లి మండల నూతన తహశీల్దార్‌గా సయ్యద్ నిజాముద్దీన్ సోమవారం బాధ్యతలు స్వీకరించారు. ఇప్పటివరకు ఇక్కడ ఇంచార్జ్ తహశీల్దార్‌గా బాధ్యతలు నిర్వహించిన జి ఆనంద్ కుమార్ తిరిగి మేడిపల్లి డిప్యూటీ తహశీల్దార్ విధులకు వెళ్లారు. బాధ్యతలు చేపట్టిన తహశీల్దార్‌కు పుష్పగుచ్ఛాన్ని అందజేసి ఘనంగా శుభాకాంక్షలు తెలియజేశారు. డిప్యూటీ తహశీల్దార్ లాస్య శ్రీ, సీనియర్ అసిస్టెంట్ ఆంజనేయులు,ఆర్ ఐ శ్రీనివాస్, జూనియర్ అసిస్టెంట్లు షఫీ మహమ్మద్,టైపిస్ట్ గౌతమి,ఆపరేటర్ రాకేష్,జిపిఓలు అజీముద్దీన్, అల్తాబ్, నరేందర్, షాదుల్లా,లక్ష్మ ణ్,గంగాధర్,నరేష్, సల్మాన్, అపర్ణ, శ్రీకాంత్ పాల్గొన్నారు.

## చలో జగిత్యాల సభకు భారీగా తరలిన బీఆర్ఎస్ శ్రేణులు



ప్రజాపక్షం /పెగడపల్లి : జగిత్యాల జిల్లా కేంద్రంలో నిర్వహించనున్న చలో జగిత్యాల బహిరంగ సభను విజయవంతం చేసేందుకు పెగడపల్లి మండలంలోని అన్ని గ్రామాల నుండి బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో తరలివెళ్లారు. సోమవారం ఉదయం నుండే మండలంలోని వివిధ గ్రామాల్లో గులాబీ జెండాలతో కార్యకర్తలు సందడి చేశారు. మండల కేంద్రంతో పాటు అన్ని గ్రామాల నుండి బస్సులు, కార్లు, ఆటోలు, బైక్ లతో కూడిన భారీ కాన్వాయ్ లతో బీఆర్ఎస్ శ్రేణులు జగిత్యాలకు బయలుదేరారు. మండలంలోని ప్రతి గ్రామం నుండి క్షేత్రస్థాయి కార్యకర్తలు, మహిళా విభాగం సభ్యులు మరియు పార్టీ అభిమానులు స్వచ్ఛందంగా తరలివచ్చారు.దారిపొడవునా బీఆర్ఎస్ పార్టీకి అనుకూలంగా నినాదాలు చేస్తూ శ్రేణులు ఉత్సాహంగా సాగారు. మాజీ ఎంపీటీసీలు సర్పంచులు, వివిధ అనుబంధ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

## ప్రజా ఆశీర్వాద సభకు బిఆర్ఎస్ పార్టీ నాయకులు

ప్రజా పక్షం/ఇబ్రహీంపట్నం : జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండల కేంద్రంతో పాటు మండలంలోని అన్ని గ్రామాల నుండి జగిత్యాల జిల్లా కేంద్రంలో జరుగుతున్న ప్రజా ఆశీర్వాద సభకు సోమవారం ప్రత్యేక వాహనాలలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు బయలుదేరారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలోని క్రొత్త బస్టాండ్ వద్ద నుండి బి ఆర్ ఎస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి నేమూరి సత్యనారాయణ, గ్రామ శాఖ అధ్యక్షుడు రేబ్బటి రాజేందర్, స్థానిక సర్పంచ్ బద్దం గోపి ఆధ్వర్యంలో 5 ప్రత్యేక బస్సులలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు,కార్యకర్తలతో కలిసి ఆశీర్వాద సభకు బయలుదేరారు.

# మద్యం తాగి వాహనం నడిపితే జైలు శిక్ష తప్పదు

### ధర్మపురి సర్కిల్ ఇన్స్‌పెక్టర్ నర్సింహారెడ్డి



ప్రజాపక్షం/గొల్లపల్లి : జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండలంలోని గోవిందుపల్లి చౌరస్తాలో ఆదివారం పోలీసులు ముమ్మరంగా డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు చేపట్టారు.ధర్మపురి సర్కిల్ ఇన్స్పెక్టర్ ఆధ్వర్యంలో స్థానిక గొల్లపల్లి సబ్ ఇన్స్పెక్టర్ ఎం .కృష్ణ సాగర్ రెడ్డి సిబ్బందితో కలసి వాహన తనిఖీ నిర్వహించారు.ఈ తనిఖీలలో భాగంగా డ్రంక్ అండ్ డ్రైవ్ పరీక్షలు నిర్వహించారు.వాహనాల తనిఖీలో 4 డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు నమోదు చేశామని తెలిపారు.ఈ సందర్భంగా ధర్మపురి సీఐ రాంనర్సింహారెడ్డి మాట్లాడుతూ మద్యం తాగి వాహనాలు నడపడం వల్ల తమ ప్రాణాలతో పాటు అమాయక బాటసారుల ప్రాణాలు కూడా ప్రమాదంలో పడుతున్నాయని మద్యం తాగి వాహనాలు నడిపితే కఠిన చర్యలు తప్పవని,త్రాగి నడిపితే జైలు శిక్ష తప్పదని హెచ్చరించారు. నిబంధనలు అతిక్రమిస్తే ఉపేక్షించేది లేదని తనిఖీలు పట్టుబడిన వారిపై భారీ జరిమాణాలు విధించడంతోపాటు వాహనాలను సీజ్ చేసి నిందితులను కోర్టులో హాజరు పరుస్తామని హెచ్చరించారు.వాహనదారులు విధిగా సరైన పత్రాలు కలిగి ఉండాలని,హెల్మెట్ ధరించాలని, మైనర్లు వాహనాలు నడిపితే తల్లి దండ్రుల మీద కేసులు నమోదు చేయబడుతాయని వాహన దారులకు సూచించారు. ఈ తనిఖీ కార్యక్రమాల్లో గొల్లపల్లి ఎస్సై ఎం కృష్ణసాగర్ రెడ్డి,పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## మాజీ మంత్రి కొప్పుల వ్యాఖ్యలను..

# ఖండించిన కాంగ్రెస్ నాయకులు

ప్రజాపక్షం/గొల్లపల్లి : రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మ ణ్ కుమార్ పై మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ చేసిన విమర్శలను మండలం కాంగ్రెస్ పార్టీ నాయకులు తీవ్రంగా ఖండించారు .నిరంతరం అభివృద్ధి కోసం శ్రమిస్తున్న మంత్రి లక్ష్మ ణ్ కుమార్ ను విమర్శించే నైతిక హక్కు లేదని వారు మండిపడ్డారు .సోమవారం జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండల కేంద్రంలోని ఆర్యవైశ్య సంఘ భవనంలో మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన పత్రిక సమావేశం లో మాజీమంత్రి కొప్పుల ఈశ్వర్ మాటల తీరుపై తీవ్రస్థాయిలో విరుచుకు పడ్డారు .ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ముస్కు నిశాంత్ రెడ్డి మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వం చేస్తున అభివృద్ధిని చూసి ఓర్వలేకనే సంక్షేమ శాఖ మంత్రి లక్ష్మ ణ్ కుమార్ పై బిఆర్ఎస్ పార్టీ నాయకులు,మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ ఇలాంటి మాటలు మాట్లాడుతున్నారని వాక్యానించారు . ధర్మపురి నియోజకవర్గం గా ఏర్పడ్డ నాటి నుండి ధర్మపురి కి మీరే ఎమ్మెల్యేగా చీఫ్ విప్ గా మంత్రి గా ప్రాతినిధ్యం వహిస్తూ సుదీర్ఘకాలంగా అధికారంలో ఉన్నారు .అన్ని అధికారాలు మీ చేతిలో ఉన్నప్పుడు ధర్మపురిని ఎందుకు అన్ని విధాలుగా అభివృద్ధి చేయలేకపోయారని ఘాటుగా విమర్శించారు .ధర్మపురి తలాపన గోదావరి ఉన్న కమిషన్లకు కక్కుర్తి పడి కొప్పుల ఈశ్వర్ ధర్మపురి లోని టేని గ్రామాలకు నీళ్లు అందించలేకపోయారని అన్నారు . మన ప్రాంత నీటిని అప్పటి మంత్రులు వారి నియోజకవర్గాలకు సిద్దిపేట సిరిసిల్లకి తరలించుకుపోతుంటే చూసుకుంటూ ఉన్నారని అన్నారు.మా నాయకులు మంత్రి అడ్లూరి లక్ష్మ ణ్ కుమార్ ఎమ్మెల్యే గా గెలిచిన నాటినుండి నేటి వరకు ధర్మపురి నియోజకవర్గ అభివృద్ధి కొరకు ఎల్లవేళల కష్టపడుతున్నారని ఆయన కృషితోనే ధర్మపురిలో నైట్ కలశాలని ఓపెన్ చేయడం జరిగిందని ధర్మపురికి డిగ్రీ కళాశాలని తీసుకురావడం జరిగిందని అన్నారు. ధర్మపురిని మీకంటే మంచిగా అభివృద్ధి చేస్తున్నందుకు మొన్న జరిగినటువంటి మున్సిపల్ ఎన్నికలలో 15 కి 15 స్థానాల్లో మా అభ్యర్థులు గెలవడం జరిగింది.లక్ష్మ ణ్ కుమార్ పనితనానికి ధర్మపురి ప్రజలు ఇచ్చిన తీర్పును చూసి ఓర్వలేక మీరు విషం చిమ్మే ప్రయత్నం చేస్తున్నారని విమర్శించారు.మా ప్రజా ప్రభుత్వం ఏర్పాటైన తరువాత ప్రతి



ఇంటికి 200 యూనిట్ల ఉచిత విద్యుత్ , మహిళలకు ఉచిత బస్సు ,ఇందిరమ్మ ఇల్లు ,కొత్త రేషన్ కార్డులు వంటి హామీలను అమలు చేస్తున్నామని గుర్తు చేశారు .గడిచిన 10 సంవత్సరాలలో మీరు అధికారంలో ఉండి కూడా ఒక్క రేషన్ కార్డు కూడా ఇవ్వలేకపోయారని ,రేషన్ కార్డు ఇవ్వడమే కాకుండా కార్డు ఉన్న ప్రతి ఒక్కరికి సన్న బియ్యం పంపిణీ చేయడం జరుగుతుందని అన్నారు. మొన్ననే రైతు భరోసా ద్వారా రైతులకు ఎకరానికి 6000 చొప్పున వారి ఖాతాలలో జమ చేయడం జరిగిందని ఈ రోజు 5 ఎకరాలలోపు ఉన్న రైతులకి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రైతు భరోసా ద్వారా నగదును వారి వారి ఖాతాలోకి జమ చేయడం జరుగుతుందని తెలిపారు. అభివృద్ధిని చూసి ఓర్వలేకనే ప్రజా ప్రభుత్వం మీద,మంత్రి లక్ష్మ ణ్ కుమార్ పైన బి ఆర్ ఎస్ నాయకులు విమర్శలు చేస్తున్నారని దుయ్యబట్టారు .మరొకసారి మీరు మంత్రి లక్ష్మ ణ్ కుమార్ మీద అనుచిత వ్యాఖ్యలు చేస్తే ఊరుకునేది లేదని మండల కాంగ్రెస్ పార్టీ పక్షాన మిమ్మల్ని హెచ్చరిస్తున్నాం అన్నారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ భీమ సంతోష్ వైస్ చైర్మన్ పురపాటి రాజిరెడ్డి, సర్పంచుల ఫోరం అధ్యక్షులు దాసరి తిరుపతి గౌడ్,సర్పంచులు కాసరపు భవాని అరవింద్ గౌడ్ ,కొక్కుల జలంధర్, మ్యాక స్వామి, కాసం రాజశేఖర్, కాస అంజలి గంగాధర్,జెల్ల అఖిల అనిల్,రాంరెడ్డి, బుర్ర సుధారాణి భూమయ్య గౌడ్, ఉపసర్పంచ్ ల ఫోరం అధ్యక్షులు ముత్యాల స్వామి,ఉపసర్పంచ్ అశోక్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ అత్తెన శివయ్య,వుటూరి సతీష్, మాజీ సర్పంచ్ చిర్ర గంగాధర్,పట్టణ అధ్యక్షులు నేరెళ్ల మహేష్,నాయకులు కొండా వెంకటేష్ గౌడ్,చెవులమద్ది గంగాధర్,కంది వెంకటేష్,లగపతి రెడ్డి,చెవులమద్ది రమేష్, సాన కొమురయ్యా ,నల్ల విక్రమ్ రెడ్డి,రామన్న,కాంగ్రెస్

## పూడూరు గ్రామంలో ఇందిరమ్మ ఇల్లు ప్రారంభం

ప్రజాపక్షం /కొడిమ్యాల : (ఏప్రిల్20)కొడిమ్యాల మండలం పూడూరు గ్రామంలో ఇందిరమ్మ ఇల్లు లబ్ధిదారుడు కవ్వం మధు నూతనంగా నిర్మించుకున్న గృహాన్ని చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం శుభప్రారంభం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రభుత్వం పేదల సంక్షేమానికి కట్టుబడి ఉందని, ప్రతి అర్హుడికి ఇల్లు కల్పించడం లక్ష్యమని తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కడారి మల్లేశం,నాయకులు రాజ నర్సింగరావు,ఏలేటి కమలాకర్ రెడ్డి,ముత్యం శంకర్,మహేష్, తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడీ ప్రీ స్కూల్ గ్రాడ్యుయేషన్ డే

ప్రజాపక్షం / సారంగాపూర్ : మహిళాభివృద్ధి శిశు సంక్షేమ శాఖ ధర్మపురి ప్రాజెక్టు వారి ఆధ్వర్యంలో జగిత్యాల జిల్లా సారంగాపూర్ మండలంలోని కోనాపూర్ గ్రామంలో పోషణ పక్వాడాలో భాగంగా అంగన్వాడీ ప్రీ స్కూల్ గ్రాడ్యుయేషన్ డే నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా అంగన్వాడీ కేంద్రాలను అలంకరించి కమిటీ మెంబర్స్‌ను, గ్రామ పెద్దలను, చిన్నారుల తల్లులను ఆహ్వానించి పిల్లలు నేర్చుకున్న ప్రి స్కూల్ కార్యక్రమాలను పిల్లల చేత ప్రదర్శింపజేసి వారికి సర్టిఫికేట్ పంపిణీ చేశారు. లత, ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు, అంగన్వాడీ టీచర్లు, తల్లిదండ్రులు పిల్లలు పాల్గొన్నారు.

## ఘనంగా మాజీమంత్రి కొప్పుల జన్మదిన వేడుకలు



ప్రజాపక్షం/ధర్మపురి : మాజీమంత్రి కొప్పుల ఈశ్వర్ జన్మదిన వేడుకలను సోమవారం బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు ధర్మపురి పట్టణంలో ఘనంగా నిర్వహించారు.స్థానిక ఇలవేల్పు శ్రీ లక్ష్మీ నృసింహస్వామి ఆలయంలో కొప్పుల ఈశ్వర్ ఆయురారోగ్యాలతో ఉండాలని కోరుతూ ప్రత్యేక పూజలు జరిపించారు.అనంతరం నందీచౌక్ కూడలి వద్ద భారీ సంఖ్యలో నాయకులు, కార్యకర్తలు టపాసులు కాల్చి కేకు కట్ చేసి మిఠాయి పంచిపెట్టారు.ఈ కార్యక్రమంలో డీసీఎంఎస్ మాజీ చైర్మన్ ఎల్లాల శ్రీకాంత్ రెడ్డి, మున్సిపల్ మాజీ చైర్ పర్సన్ సంగి సత్తెమ్మ, పార్టీ మండల,పట్టణ కన్వీనర్లు అయ్యోరి రాజేష్ కుమార్,బండారి రంజిత్,ఒడ్నాల మల్లేశం,సంగి శేఖర్,చిలివేరి శ్యామ్,స్తంభంకాడి మహేష్,ఎల్లాగౌడ్, నర్సయ్య, అశోక్,రవి, ఆసిఫ్,శ్రీనివాస్, కార్తీక్ పాల్గొన్నారు.

**పెగడపల్లి :** మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ జన్మదిన వేడుకలు పెగడపల్లి మండల కేంద్రంలో సోమవారం ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు మండల కేంద్రంలోని శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానంలో ప్రత్యేక పూజలు నిర్వహించి,ఆయన నిండు నూరేళ్లు ఆరోగ్యంగా ఉండాలని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం స్థానిక అంబేద్కర్ విగ్రహ ఆవరణలో పార్టీ శ్రేణులు భారీ కేక్ కట్ చేసి, స్వీట్లు పంపిణీ చేశారు. నియోజకవర్గ అభివృద్ధిలో కొప్పుల ఈశ్వర్ చేసిన కృషిని ఈ సందర్భంగా నాయకులు కొనియాడారు. ఈ కార్యక్రమంలో పార్టీ అధ్యక్షులు మల్లారెడ్డి, సర్పంచులు రాచకొండ ఆనంద్, కాసెట్టి వీరేశం, మాజీ సర్పంచ్లు రంగు శ్రీనివాస్, కోరుకంటి రాజేశ్వరరావు, వీరబోయిన రాజమల్లు, ఉప్పులంచ లక్ష్మ ణ్, నాయకులు నరేందర్ రెడ్డి,కరుణాకర్ రావు,నాగుల రాజశేఖర్, బొమ్మల స్వామి,ప్రవీణ్ రావు, లక్ష్మీ నారాయణ,అరుణ్,విజయ్,నరసింహారెడ్డి,రాయమల్లు, తిరుపతి, పద్మ,అజయ్, వినోద్,భాస్కర్ రెడ్డి,కనకయ్య,గంగాధర్, శ్రీనివాస్, రవీందర్, రహీం,రాజు,సత్యనారాయణ,తిరుపతి,లక్ష్మీ నారాయణ,జానీ పాషా, మల్లేశం, రమేష్,సత్తయ్య,గంగాధర్ బీఆర్ఎస్ పార్టీ మండల నాయకులు,కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## భక్తాంజనేయ స్వామి ఆలయ చైర్మన్ గా సుధాకర్ రావు



ప్రజాపక్షం /ధర్మపురి : జగిత్యాల జిల్లా ధర్మపురి మండలం కమలాపూర్ గ్రామంలోని శ్రీ భక్తాంజనేయ స్వామి దేవాలయ చైర్మన్ గా కొండపెల్లి సుధాకర్ రావు ను,వైస్ చైర్మన్ గా దీటి లక్ష్మ ణ్ ను సోమవారం కమిటీ సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.తన నియామకం పట్ల హర్షంవ్యక్తం చేసిన సుధాకర్ రావు సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మ ణ్ కుమార్ సహకారంతో ఆలయ అభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు.

## సరిహద్దులు తొలగించిన వారిపై చర్యలు తీసుకోవాలి

**పజాపక్షం/ మల్లాపూర్ :** వేంపల్లి గ్రామ సరిహద్దులు చూపే బోర్డులను సరిహద్దు గ్రామమైన వెంకట్రావుపేట గ్రామపంచాయతీ కార్యదర్శి ధ్వంసం చేశారని ఆయనపై చర్యలు తీసుకోవాలని కోరుతూ వేంపల్లిగ్రామ సర్పంచ్ గుగ్లవత్ రాజేందర్ ప్రజావాణిలో కలెక్టర్కు ఫిర్యాదు చేశారు. గతంలో జిల్లా కలెక్టర్ ఆదేశాలతో అప్పటి సర్పంచ్ సరిహద్దులు ఏర్పాటు చేశారని, కానీ ప్రస్తుత పంచాయతీ కార్యదర్శి వాటిని ధ్వంసం చేసి వెంకట్రావు పేట గ్రామ పరిధిలో వస్తుందంటూ నిర్మించుకున్న నిర్మాణాలకు సైతం నోటీసులు జారీ చేస్తూ దుశ్చర్యకు పాల్పడుతున్నారన్నారు. ఉమ్మడి గ్రామల ఆస్తులపై వేంపల్లి గ్రామానికి సంబంధం లేదంటూ ప్రచారం చేస్తూ ఇబ్బందులకు పాల్పడుతున్నాడని, ప్రశ్నిస్తే దురుసుగా మాట్లాడుతున్నారని, ఆయనపై విచారణ చేపట్టి చర్యలు తీసుకోవాలని ఇచ్చిన వినతి పత్రంలో కోరారు.

## పోచమ్మ, పోతరాజు విగ్రహాల ప్రాణ ప్రతిష్ఠాపన

**ప్రజాపక్షం/పెంచికల్‌పేట్ :** మండలంలోని ఎల్లూరు కొత్తగూడ గ్రామంలో నూతనంగా నిర్మించిన పోచమ్మ ఆలయంలో పోచమ్మ, పోతరాజు విగ్రహాల ప్రాణ ప్రతిష్ఠాపన కార్యక్రమం సోమవారం ఘనంగా జరిగింది. మూడు రోజుల పాటు జరిగిన ఈ ధార్మిక వేడుకల్లో భాగంగా చివరి రోజు వేద పండితుల మంత్రోచ్చారణల మధ్య విగ్రహాలను ప్రతిష్ఠించారు. ఈ సందర్భంగా భక్తులు అమ్మవారికి బోనాలు సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ పరిసరాలు భక్తులతో కిక్కిరిసిపోయి ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది. అనంతరం ఎస్సై అనిల్ కుమార్, అర్చకులు, ఆలయ కమిటీ సభ్యులు కలిసి అమ్మవారిని దర్శించుకొని మొక్కులు చెల్లించుకున్నారు. గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని భక్తిశ్రద్ధలతో విజయవంతం చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## కెజిబివి పాఠశాలను తనిఖీ చేసిన ఎంపిడిఒ



**ప్రజాపక్షం / పెంచికలపేట :** పెంచికలపేట మండలంలోని కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాన్ని (కెజిబివి) ఎంపిడిఒ మహేందర్ రెడ్డి సోమవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాల నిర్వహణకు సంబంధించిన రికార్డులను క్షుణ్ణంగా పరిశీలించారు. విద్యార్థినులకు అందుతున్న వసతులు, విద్యాబోధన గురించి సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. అనంతరం విద్యార్థినులతో మాట్లాడి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం నిర్ణయించిన మెనూ ప్రకారం విద్యార్థినులకు నిర్ణీత సమయానికి పౌష్టికాహారం అందించాలని, ఆహార పదార్థాల తయారీలో నాణ్యత పాటించాలని సూచించారు. పాఠశాల పరిసరాలను ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచుకోవాలని, విద్యార్థినుల ఆరోగ్యం, పరిశుభ్రతపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని స్పష్టం చేశారు. విధుల్లో ఎటువంటి నిర్లక్ష్యం వహించినా చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ తనిఖీలో పాఠశాల ప్రత్యేక అధికారి కవిత, సిబ్బంది పాల్గొన్నారు.

## విద్యార్థులకు మెరుగైన విద్య

**ప్రజాపక్షం/ఉట్నూర్ :** ఆశ్రమ పాఠశాల విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో నాణ్యమైన విద్యాబోధన చేయాలని ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి యువరాజ్ మార్మాట్ ఉపాధ్యాయులను ఆదేశించారు. సోమవారం ఉట్నూర్ గిరిజన బాలికల ఆశ్రమ పాఠశాలను సందర్శించిన ఆయన విద్యార్థులకు అందుతున్న భోజనం, వైద్యం, విద్యా సౌకర్యాలపై ఆరా తీశారు. వారితో కలిసి భోజనం చేసి ఆహార నాణ్యతను పరిశీలించారు. పాఠశాల పరిసరాలను శుభ్రంగా ఉంచి వ్యాధులు ప్రబలకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సిబ్బందికి సూచించారు.

# అమరవీరుల త్యాగాలు చిరస్మరణీయం

### ఆదివాసీ సేన జిల్లా అధ్యక్షుడు కొట్నాక గణపతి



**ప్రజాపక్షం / తిర్యాణి :** ఇంద్రవెల్లి అమరవీరుల త్యాగాలు చిరస్మరణీయమని ఆదివాసీ సేన జిల్లా అధ్యక్షుడు కొట్నాక గణపతి పేర్కొన్నారు. సోమవారం మండల కేంద్రంలోని ఆదివాసీ కుమ్రంభీం భవన్‌లో ఇంద్రవెల్లి అమరవీరుల సంస్మరణ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. 1980 ఏప్రిల్ 20న జరిగిన ఇంద్రవెల్లి ఘటనలో ప్రాణాలు కోల్పోయిన అమరవీరుల స్థూపం చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అమరవీరుల సంస్మరణ దినోత్సవాన్ని ప్రభుత్వం అధికారికంగా నిర్వహించడం అభినందనీయమన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఆదివాసుల అభ్యున్నతికి కృషి చేస్తూ వారి సంక్షేమం కోసం పలు కార్యక్రమాలు చేపడుతోందని వివరించారు. అమరవీరుల ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ పునరంకితం కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో కుడ్మేత సంతోష్, కొట్నాక తులసీరాం, ఆత్రం లక్ష్మిన్, సిడం భగవంత్ రావు, కుమ్రం తిరుపతి, ఆత్రం ప్రభాకర్, ఆత్రం చిత్రు, వెడ్మ మధుకర్, తుమ్రం సోనేరావు, ఆత్రం వినోద్ కుమార్ పాల్గొన్నారు.

# వసతి గృహాల్లో సౌకర్యాలు మెరుగుపరచాలి

### తనిఖీ చేసిన ఎంపిడిఒ వేముల మల్లేష్



**ప్రజాపక్షం / తిర్యాణి :** ప్రభుత్వ వసతి గృహాల్లో విద్యార్థులకు అందుతున్న సౌకర్యాలను మెరుగుపరచాలని, లోపాలు ఉంటే వెంటనే సరిదిద్దాలని తిర్యాణి ఎంపిడిఒ వేముల మల్లేష్ అధికారులను ఆదేశించారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా సోమవారం ఆయన మండలంలోని రొంపల్లి, మంగి ప్రభుత్వ ఆశ్రమ ఉన్నత పాఠశాలలతో పాటు మాణిక్యాపూర్ కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయ (కెజిబివి) వసతి గృహాలను విస్తృతంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కిచెన్ షెడ్ల పరిస్థితి, తాగునీటి ప్లాంట్ల పనితీరు, మరుగుదొడ్లు, డ్రైనేజీ వ్యవస్థను ఆయన స్వయంగా పరిశీలించారు. వసతి గృహాల్లో నిల్వ ఉన్న ఆహార పదార్థాల నాణ్యతను, వాటి గడువు తేదీలను సమగ్రంగా తనిఖీ చేశారు. విద్యార్థుల ఆరోగ్య పరిరక్షణ దృష్ట్యా పరిసరాల పరిశుభ్రతపై ప్రత్యేక దృష్టి సారించాలని సిబ్బందికి సూచించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ హాస్టళ్ల నిర్వహణలో ఎటువంటి నిర్లక్ష్యం వహించకూడదని, విద్యార్థులకు మెరుగైన వసతులు కల్పించడమే లక్ష్యంగా ఈ తనిఖీలు నిర్వహిస్తున్నామని తెలిపారు. అవసరమైన చోట తగిన మార్గదర్శకాలు జారీ చేస్తూ నిర్వహణను మరింత పటిష్టం చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వసతి గృహాల సిబ్బంది, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# బసవేశ్వరుడు గొప్ప సంఘ సంస్కర్త




వీరశైవ సంఘం నాయకులు దీకొండ సంజీవ్ కుమార్

**ప్రజాపక్షం/ రెబ్బెన :** బసవేశ్వరుడు గొప్ప సంఘ సంస్కర్త అని, దళితుల పాలిట దేవుడని వీరశైవ సంఘం నాయకులు దీకొండ సంజీవ్ కుమార్ కొనియాడారు. సోమవారం రెబ్బెన మండలంలోని ఎస్‌వి ఇంగ్లీష్ మీడియం హైస్కూల్‌లో బసవేశ్వర జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బసవేశ్వర చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ 12వ శతాబ్దానికి చెందిన బసవేశ్వరుడు కులమత, లింగ భేదాలు లేని సమాజం కోసం పోరాడారని తెలిపారు. స్త్రీలకు సమాన హక్కులు కల్పించడంలో ఆయన కీలక పాత్ర పోషించారని పేర్కొన్నారు. కల్యాణ చాళుక్యుల కాలంలో సామాజిక, ఆధ్యాత్మిక చర్చల కోసం ఆయన ఏర్పాటు చేసిన అనుభవ మంటపం ప్రపంచంలోనే మొదటి పార్లమెంటుగా ప్రసిద్ధి గాంచిందని వివరించారు. కాయకవే కైలాసం అనే నినాదంతో కర్మయోగాన్ని బోధించిన మహనీయుడని కొనియాడారు. ఈ సందర్భంగా విద్యార్థులకు మిఠాయిలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సింగరేణి డిప్యూటీ మేనేజర్ దీకొండ సాయి తేజ, శ్రీనివాస్, ఒడ్నాల సందీప్, డి.హిమబిందు, మంజు, నవ్య, విద్యార్థులు పాల్గొన్నారు.

# మరణించిన రైతు కుటుంబానికి బీమా అందజేత



**ప్రజాపక్షం / కౌటాల :** కౌటాల మండలంలోని గురుడపేట ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ద్వారా పంట రుణం పొందిన సభ్యుని కుటుంబానికి సోమవారం ఇన్సూరెన్స్ క్లెయిమ్ మొత్తాన్ని అందజేశారు. బాబాసాగర్ గ్రామానికి చెందిన నాగపురి దేవాజీ అనే రైతు సహకార సంఘంలో సభ్యత్వం పొంది పంట రుణం తీసుకున్నారు. ఆయన సహజ మరణం చెందడంతో సభ్యుని ఇన్సూరెన్స్ కింద మంజూరైన 2 లక్షల రూపాయల చెక్కును బ్యాంకు అధికారులు మృతుడి కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా బ్యాంకు మేనేజర్ శ్రీనివాస్ మాట్లాడుతూ సహకార సంఘాల ద్వారా రుణాలు తీసుకోవడం వల్ల రైతులకు కేవలం పెట్టుబడి సాయమే కాకుండా, ఇలాంటి విపత్కర పరిస్థితుల్లో వారి కుటుంబాలకు ఆర్థిక భద్రత లభిస్తుందని తెలిపారు. ప్రతి రైతు సహకార సంఘాల్లో సభ్యత్వం పొంది ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సెక్రటరీ బి. రాజేష్, సిబ్బంది తాజిం హుస్సేన్ పాల్గొన్నారు.

# ఆలయ నిర్మాణానికి విరాళం

**ప్రజాపక్షం / జన్నారం :** జన్నారం పంచాయతీ పరిధిలోని సుందరయ్య నగర్ కాలనీలో నూతనంగా నిర్మిస్తున్న హనుమాన్ ఆలయానికి అఖిల భారత్ విశ్వకర్మ సంఘం మంచిర్యాల జిల్లా అధ్యక్షుడు శ్రీరాముల గంగాధర్ 5,116 రూపాయల విరాళాన్ని అందజేశారు. సోమవారం ఆయన ఆలయ నిర్మాణ కమిటీ సభ్యులకు ఈ నగదును అందజేశారు. ఈ సందర్భంగా గంగాధర్ మాట్లాడుతూ హనుమాన్ ఆలయ నిర్మాణం ఆధ్యాత్మికంగా ఎంతో ఉపయోగకరమని, దాతలు పెద్ద సంఖ్యలో ముందుకు వచ్చి ఆలయ నిర్మాణానికి తమ వంతు సహకారం అందించాలని కోరారు. అనంతరం ఆలయ కమిటీ సభ్యులు శ్రీరాముల గంగాధర్‌ను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఆలయ నిర్మాణ కమిటీ సభ్యులు దేవిదాస్, కామెర కవిత పాల్గొన్నారు.

## అంగన్వాడీ టీచర్లకు సెల్‌ఫోన్ల పంపిణీ



**ప్రజాపక్షం / జన్నారం :** అంగన్వాడీ కేంద్రాల్లో సేవలను మెరుగుపరిచేందుకు ప్రభుత్వం నుంచి అందిన సెల్‌ఫోన్లను జన్నారం మండల కేంద్రంలోని ఎంపిడిఒ కార్యాలయంలో అంగన్వాడీ టీచర్లకు పంపిణీ చేశారు. సోమవారం జరిగిన ఈ కార్యక్రమంలో అధికారులు, ప్రజాప్రతినిధులు కలిసి వివిధ గ్రామాలకు చెందిన టీచర్లకు ఫోన్లను అందజేశారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ అంగన్వాడీ కేంద్రాల్లో పిల్లలు, గర్భిణీ స్త్రీల వివరాలను ఎప్పటికప్పుడు ఆన్‌లైన్‌లో సులభంగా నమోదు చేయడం కోసం ఈ సెల్ ఫోన్లు ఎంతగానో ఉపయోగపడతాయని, డిజిటల్ విధానం ద్వారా పారదర్శకత పెరుగుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ ఛైర్మన్ దుర్గం లక్ష్మీ నారాయణ, వైస్ ఛైర్మన్ ఫసుల్లా, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ముజఫర్, నాయకులు మోహన్ రెడ్డి, ఎమ్మార్వో భక్తయ, ఎంపీడీవో ఉమర్ షరీఫ్, జక్కు సుష్మ భూమేష్, నందు నాయక్, సతీష్, సీడీపీవో సూపర్వైజర్లు, అంగన్వాడీ టీచర్లు పాల్గొన్నారు.

## తిర్యాణి ఎస్ఐగా సుబ్బారావు బాధ్యతలు



**ప్రజాపక్షం/తిర్యాణి:** తిర్యాణి మండల నూతన ఎస్ఐగా పి.సుబ్బారావు సోమవారం బాధ్యతలు స్వీకరించారు. మంచిర్యాల జిల్లా చెన్నూరు నుండి ఇక్కడికి బదిలీపై వచ్చిన ఆయనకు పోలీస్ సిబ్బంది ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో శాంతి భద్రతల పరిరక్షణకు ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తామని, శాంతి భద్రతల విషయంలో రాజీ పడే ప్రసక్తే లేదని, తప్పు చేసిన వారిపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రజలు పోలీసులకు సహకరించాలని, మండలంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకున్నా వెంటనే సమాచారం అందించాలని కోరారు. ఫ్రెండ్లీ పోలీసింగ్‌లో భాగంగా బాధితులకు న్యాయం చేస్తామని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎఎస్ఐ లాల్ సింగ్, హెడ్ కానిస్టేబుల్ శ్రీనివాస్, మహిళా కానిస్టేబుళ్లు జ్యోతి, మల్లేశ్వరి పాల్గొన్నారు.

## వసతి గృహాల్లో మెరుగైన వసతులు కల్పించాలి



**ప్రజాపక్షం / మందమర్రి :** మందమర్రిలోని ఎస్సీ కళాశాల బాలుర వసతి గృహాన్ని ఎంపిడిఒ రాజేశ్వర్ సోమవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. వసతి గృహంలోని వంటగది, శౌచాలయాలు, విద్యార్థుల గదులతో పాటు తాగునీటి సౌకర్యాలను ఆయన స్వయంగా పరిశీలించారు. విద్యార్థుల ఆరోగ్యం, భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని, నిర్వహణలో లోపాలు ఉంటే వెంటనే సరిదిద్దాలని సిబ్బందిని ఆదేశించారు. ముఖ్యంగా పారిశుధ్యం విషయంలో ఎటువంటి నిర్లక్ష్యం వహించకూడదని, వంటగదిని ఎల్లప్పుడూ పరిశుభ్రంగా ఉంచాలని సూచించారు. విద్యార్థులు నివసించే గదుల్లో గాలి ప్రసరణ, వెలుతురు ఉండేలా చూడాలని, మౌలిక వసతుల కల్పనలో రాజీ పడకూడదని స్పష్టం చేశారు. ప్రతి విద్యార్థికి ఆరోగ్యకరమైన, సురక్షితమైన వాతావరణం కల్పించాల్సిన బాధ్యత నిర్వాహకులపై ఉందని తెలిపారు. అనంతరం మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ప్రజావాణి కార్యక్రమం నిర్వహించారు. ప్రజల నుండి ఫిర్యాదులను స్వీకరించి, వాటి పరిష్కారానికి తక్షణ చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ప్రజా సమస్యలను వేగంగా పరిష్కరించడమే ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## సినీనటి పూనమ్ కౌర్ ప్రత్యేక పూజలు



ప్రజాపక్షం/ వేములవాడ : వేములవాడ భీమేశ్వర స్వామి ఆలయంలో సోమవారం సినీనటి పూనమ్ కౌర్ స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఆమె స్వామివారికి కోడె మొక్కులు చెల్లించారు. అనంతరం ఆలయ మండపంలో అర్చకులు, వేద పండితులు ఆమెకు ఆశీర్వచనం అందజేసి, స్వామి వారి తీర్థప్రసాదాలను అందించారు.

## సమస్యల పరిష్కారానికే ప్రజావాణి: కలెక్టర్ గరిమ



ప్రజాపక్షం/రాజన్న సిరిసిల్ల : సమస్యల పరిష్కారానికే ప్రజావాణి కార్యక్రమం నిర్వహిస్తున్నామని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ తెలిపారు. జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలోని ఆడిటోరియంలో సోమవారం ప్రజావాణి నిర్వహించగా, జిల్లా కలెక్టర్ ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. ప్రజావాణికి మొత్తం 218 దరఖాస్తుల రాగా, వాటిని సంబంధిత శాఖల అధికారులకు అందజేసి.. వాటిని పరిష్కరించాలని కలెక్టర్ ఆదేశించారు. ఏఓ కలెక్టరేట్, తహసీల్ ఆఫీస్ బోయినపల్లి, చందుర్తి, గంభీరావుపేట, ఎంపీడీఓ ఇల్లంతకుంట, విద్యాశాఖ, లీడ్ బ్యాంక్ మేనేజర్, సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్, డీఈ సెక్షన్ సూపరింటెంట్, జీజీహెచ్ సిరిసిల్ల, పశు వైద్య సంవర్ధక శాఖ, అటవీ శాఖ, జిల్లా వైద్యాధికారి, మైనార్టీ సంక్షేమ శాఖ, ఎక్సైజ్ అధికారికి ఒకటి చొప్పున వచ్చాయి. ఎంపీడీఓ బోయినపల్లి, గంభీరావుపేట, ఎల్లారెడ్డిపేట, ఆర్డీఓ సిరిసిల్లకు 2 చొప్పున, చేనేత జౌళి శాఖ, ఎంపీడీఓ చందుర్తి, ఎస్పీ కార్యాలయం, తహసీల్ ఆఫీస్ కోనరావుపేట, జిల్లా పౌర సరఫరాల అధికారి, డీటీసీపీఓ, నీటి పారుదల శాఖకు 3 చొప్పున, తహసీల్ ఆఫీస్ ఇల్లంతకుంట, విద్యుత్ శాఖ, ఎస్డీసీ, తహసీల్ ఆఫీస్ ముస్తాబాద్, తహసీల్ ఆఫీస్ వేములవాడ, వేములవాడ రూరల్, ఎల్లారెడ్డిపేటకు 4 చొప్పున, ఎంపీడీఓ కోనరావుపేట, తంగళ్ళపల్లి, మున్సిపల్ వేములవాడకు 5 చొప్పున, ఆర్డీఓ వేములవాడకు 6, జిల్లా సంక్షేమ అధికారి, జిల్లా పంచాయతీ అధికారి, తహసీల్ ఆఫీస్ సిరిసిల్లకు 7 చొప్పున, ఉపాధి కల్పనా శాఖ, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారికి 13 చొప్పున, మున్సిపల్ కమిషనర్ సిరిసిల్లకు 35 వచ్చాయి. ఈ ప్రజావాణిలో అదనపు కలెక్టర్ గడ్డం నగేష్, సిరిసిల్ల, వేములవాడ ఆర్డీఓలు వెంకటేశ్వర్లు, రాధాభాయి, హౌసింగ్ పీడీ వెంకట మాధవరావు తదితరులు పాల్గొన్నారు.

# రైతును రాజు చేయడమే లక్ష్యం

### ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్



ప్రజాపక్షం /ముస్తాబాద్ : రైతును రాజు చేయడమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం పథకాలు అమలు చేస్తుందని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ తెలిపారు. ఎస్డిఎఫ్ నిధులు రూ.31 లక్షలతో ముస్తాబాద్ మండలం నామాపూర్ గ్రామంలో నిర్మించిన ఉప కార్య నిర్వహక ఇంజనీర్, ఇరిగేషన్ సబ్ డివిజన్ నెంబర్ 4 కార్యాలయ భవనాన్ని సోమవారం ముఖ్య అతిథిగా ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ.. రాష్ట్రంలో పెండింగ్ లో ఉన్న ప్రాజెక్ట్ లను పూర్తి చేసేందుకు సీఎం రేవంత్ రెడ్డి ప్రత్యేక కార్యాచరణతో ముందుకు వెళ్తున్నారని వివరించారు. సాగు అభివృద్ధి పనులు చేయిస్తున్నారని పేర్కొన్నారు. నీటి పారుదల ప్రాజెక్ట్ ల పనులు వేగంగా పూర్తి చేసేందుకు .. రైతులకు ఉత్తమ సేవలు అందించేందుకు ప్రభుత్వం నీటి పారుదల శాఖకు భవనాలు నిర్మిస్తుందని తెలిపారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక లో భాగంగా రాష్ట్రంలో ఇప్పటి వరకు చేసిన అభివృద్ధి, సంక్షేమ పనులు ప్రజల్లోకి తీసుకు వెళ్లడం, భవ్యిషత్ ప్రణాళికలు రచించడమే లక్ష్యంగా ప్రజా ప్రభుత్వం ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమాన్ని అమలు చేస్తుందని తెలిపారు. ఇప్పటికే జిల్లాలో పారిశుధ్య పనులు, రెసిడెన్షియల్ విద్యార్థులు, ప్రజలకు ప్రత్యేక వైద్య పరీక్షలు చేయించామని, అవగాహన కార్యక్రమాలు, ర్యాలీలు నిర్వహించామని వెల్లడించారు. ప్రజా ప్రభుత్వంలో అభివృద్ధి.. సంక్షేమమే లక్ష్యంగా ముందుకు వెళ్తున్నామని తెలిపారు. కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ నాగుల సత్యనారాయణ గౌడ్, జిల్లా నీటి పారుదల శాఖ అధికారి కిశోర్ కుమార్, మండల ప్రత్యేక అధికారి, జిల్లా ఉపాధి కల్పన శాఖ అధికారి రాఘవేందర్, తహసీల్దార్ ఫరూఖ్, ఎంపీడీవో లచ్చాలు, సర్పంచ్ అనిల్ తదితరులు పాల్గొన్నారు.

# మట్టి పూడికతీత పనులు ప్రారంభం



ప్రజాపక్షం/బాల్కొండ : మహాత్మాగాంధీ ఉపాధిహామీ పథకంలో కొత్తగా మంజూరైన ఎస్ఆర్ఎస్పి పూడిక తీయటం పనులను సర్పంచ్ గుండేటి మోహన్‌రెడ్డి సోమవారం ప్రారంభించి మాట్లాడారు. మండలంలోని జలాల్ పూర్ గ్రామంలో, ఎస్సారెస్పీలో నల్ల మట్టిని రైతుల పొలాలకు తీసుకెళ్లాలని, ఎండలు ఎక్కువగా ఉన్నందున ఉదయం 67 వరకు పనులకు వచ్చి 10–11 గంటలలోపు వెళ్లాలని అలాగే నీళ్ల ఓఆర్ఎస్ పాకెట్స్ అందుబాటులో ఉంచుకోవాలని సూచించారు. కార్యక్రమంలో వేల్పూర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ క్యాతం కిషన్‌గౌడ్, వార్డు సభ్యులు, మాజీ ఎంపీటీసీ రాటం సాగర్, గంగు, ఫీల్డ్ అసిస్టెంట్ అనిల్‌కుమార్, ఉపాధిహామీ కూలీలు పాల్గొన్నారు.

## రైతులకు మద్దతు ధర అందించేందుకు కొనుగోలు కేంద్రాలు

### జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్



ప్రజాపక్షం/రాజన్న సిరిసిల్ల : జిల్లావ్యాప్తంగా రైతుల సౌకర్యం కోసం ఐకేపీ, పీఏసీఎస్, మెప్మా ఇతర శాఖల ఆధ్వర్యంలో మొత్తం 239 ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభిస్తున్నామని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ తెలిపారు. తంగళ్ళపల్లి మండలం తాడూర్ గ్రామం, ముస్తాబాద్ మండలం గూడెం గ్రామంలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలను జిల్లా కలెక్టర్ సోమవారం ప్రారంభించారు. కొనుగోలు కేంద్రాల్లో రైతుల కోసం ఏర్పాటు చేసిన టెంట్, నీటి వసతి పరిశీలించి.. అధికారులకు పలు సూచనలు చేశారు. ధాన్యం తేమ శాతం పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడారు. కొనుగోలు కేంద్రాల్లో రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఏర్పాట్లు చేయాలని సూచించారు. సరైన తేమ వచ్చిన ధాన్యాన్ని కొనుగోలు చేయాలని ఆదేశించారు. ధాన్యం సేకరణ పై ఇప్పటికే మార్కెటింగ్, పౌర సరఫరాల శాఖ, జిల్లా వ్యవసాయ అధికారి, సహకార శాఖ అధికారి, రైస్ మిల్లర్లు, ట్రాన్స్పోర్ట్ కాంట్రాక్టర్లతో సమీక్ష సమావేశం నిర్వహించామని గుర్తు చేశారు. కొనుగోలుకు కావలసిన ఎలక్ట్రానిక్ యంత్రాలు, గన్ని సంచులు అందుబాటులో ఉన్నాయని వివరించారు. వేసవి నేపథ్యంలో రైతుల కోసం టెంట్లు, నీటి వసతి, ఓ ఆర్ ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉండాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్ పర్సన్లు తలారి రాణి, స్వరూపారెడ్డి, వైస్ చైర్మన్ నర్సింగం, అదనపు కలెక్టర్ గడ్డం నగేష్, సిరిసిల్ల ఆర్డీఓ వెంకటేశ్వర్లు, డీఆర్డీఓ గీత, జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారి బుచ్చిబాబు, మేనేజర్ నరసింహ, జిల్లా సహకార అధికారి రామకృష్ణ, అఫ్జల్ బేగం, తహసీల్దార్లు ఫరూఖ్, విజయ ప్రకాష్ రావు, ఎంపీడీఓ లచ్చాలు, అదనపు డీఆర్డీఓ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# బైక్‌పై లిఫ్ట్ అంటూ బంగారంతో పరార్



ప్రజాపక్షం /ముస్తాబాద్ : లిఫ్ట్ పేరుతో మహిళను మోసం చేసి బంగారు ఆభరణంతో పరారైన సంఘటన ముస్తాబాద్ మండలంలో చోటు చేసుకుంది, ఆవునూరు గ్రామానికి చెందిన పొన్నాల యాదమ్మ ఆదివారం ముస్తాబాద్ వెళ్లేందుకు రోడ్డుపై నిలుచుండి, వాహనాల కోసం ఎదురు చూస్తుండగా ద్విచక్ర వాహనదారుడు,లిఫ్ట్ ఇస్తానని చెప్పి ఆమెను బైక్ పై ఎక్కించుకొని వెంకయ్య కంట గ్రామ శివారులో ,చేరుకున్న తర్వాత ఆ మహిళకు మాయ మాటలు చెప్పి ఆమె ధరించిన బంగారు ఆభరణాలు, తీసుకొని అక్కడి నుండి పరారయ్యాడు. సమాచారం తెలవడంతో ఎస్సై గణేష్ తో పాటు పోలీస్ సిబ్బంది అక్కడికి చేరుకొని దర్యాప్తు చేపట్టారు. నిందితుడు పై కేసు నమోదు చేసి గాలింపు చర్యలు మొదలుపెట్టారు. తెలియని వారి వాహనాలలో ప్రయాణించేటప్పుడు, అప్రమత్తంగా ఉండాలని ఎస్సై గణేష్ సూచించారు.

## నేడు విద్యుత్ వినియోగుదారుల సమస్యల పరిష్కార వేదిక

ప్రజాపక్షం/బాల్కొండ : మండల కేంద్రంలోని విద్యుత్ సబ్‌స్టేషన్ కార్యాలయం వద్ద మంగళవారం ఉదయం 10.30 నుంచి మధ్యాహ్నం 1 గంటల వరకు విద్యుత్ వినియోగదారుల సమస్యల పరిష్కార వేదిక సీజీఆర్ఎఫ్ చైర్‌పర్సన్ నారాయణ ఆధ్వర్యంలో నిర్వహించబడుతుందని డీఈబీ రఘు, పెర్కిట్ ఏడీఈ శ్రీనివాస్, బాల్కొండ ఏఈ కిషన్ పేర్కొన్నారు. బాల్కొండ, పెర్కిట్, ముప్కాల్, మెండోరా మండలాల విద్యుత్ వినియోగదారులు తమ సమస్యలు ప్రత్యక్షంగా ఫిర్యాదు చేయవచ్చన్నారు. ఈ అవకాశాన్ని అందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## నిర్మాణ పనుల పరిశీలన



ప్రజాపక్షం/తలమడుగు: తలమడుగు మండలంలోని సుంకిడి గ్రామంలో నిర్మాణంలో ఉన్న వీవో భవనం, పాఠశాల భవన నిర్మాణ పనులను పంచాయతీ రాజ్ ఈఈ శివరాం సోమవారం పరిశీలించారు. భవన నిర్మాణ పనులు జరుగుతున్న తీరును అధికారులను, కాంట్రాక్టర్లను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భవనాల నిర్మాణంలో ఎక్కడా నాణ్యత లోపించకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశించారు. విద్యార్థులకు, సంఘం సభ్యులకు వీలైనంత త్వరగా భవనాలను అందుబాటులోకి తెచ్చేలా పనులను వేగవంతం చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ మగ్గిడి నర్సమ్మ ప్రకాష్, పంచాయతీ కార్యదర్శి సుజాత, మాజీ సర్పంచ్ వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## గౌడ కులస్తులు ప్రశ్నించాలి

ప్రజాపక్షం/నిజామాబాద్ : రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల విడుదల చేసిన కులగణన సమగ్ర సర్వే జాబితాలో గౌడ కులస్తుల జనాభాను తక్కువ చేసి చూపించటంపై గౌడ కులస్తులు ముక్తకంఠంతో ప్రశ్నించాలని సిరికొండ మండల గౌడ యూత్ అధ్యక్షులు కోరేపువ శ్రీకాంత్ గౌడ్ తెలిపారు. రాష్ట్రంలోని పట్టణ ప్రాంతాల్లో, గ్రామీణ ప్రాంతాల్లో దాదాపుగా అన్ని గ్రామాల్లో గౌడ కులస్తులు ఉంటారని గ్రామంలో అందరితో కలిసిమెలిసి ఉంటూ గ్రామాల్లో ప్రముఖ పాత్ర పోషిస్తారన్నారు. గౌడ జనాభాను సమగ్ర కులజనన సర్వేలో 4.6 శాతంగా మాత్రమే తక్కువ చూపించారని తెలిపారు. దీనిని రాష్ట్రంలోని వివిధ పార్టీల గౌడ నాయకులు, ఉద్యోగులు, గౌడ కులసంఘాల నాయకులు, యువకులు ప్రతిఒక్కరూ ప్రశ్నించాలని కోరారు.

## గుడుంబా స్థావరాలపై పోలీసుల దాడి



ప్రజాపక్షం/వీర్నపల్లి : మండల కేంద్రంలోని బంజేరు గ్రామం కోక్యా తండాలో అక్రమంగా గుడుంబా అమ్ముతున్నారని వచ్చిన సమాచారం మేరకు, స్థానిక ఎస్ఐ వేముల లక్ష్మణ్ స్టేషన్ సిబ్బందితో కలిసి సోమవారం తనిఖీలు నిర్వహించారు. నలుగురు వ్యక్తులు తమ ఇండ్ల వద్ద అక్రమంగా గుడుంబా అమ్ముతున్నట్లు గుర్తించి, గుడుంబా తయారీకి ఉపయోగించే ముడి పదార్థాలను సుమారు 200 లీటర్ల వరకు ధ్వంసం చేసి, వారిపై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు. నిషేదిత గుడుంబా తయారీ, విక్రయాలపై ప్రతి ఒక్కరు బాధ్యతాయుతంగా ఉండి పోలీసులకు సమాచారం అందించాలని పోలీసులు విజ్ఞప్తి చేశారు.

## కెసిఆర్‌ను కలిసిన గుండారపు కృష్ణారెడ్డి

ప్రజాపక్షం/ఎల్లారెడ్డిపేట : జగిత్యాలలో నిర్వహించే బిఆర్ఎస్ ప్రజా ఆశీర్వాద సభ సందర్భంగా రాజన్న సిరిసిల్ల జిల్లా రెడ్డి సంఘం అధ్యక్షులు గుండారపు కృష్ణారెడ్డి జిల్లా అధ్యక్షులు తోట ఆగయ్యతో కలిసి మాజీ సీఎం కెసిఆర్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వరాష్ట్ర సాధకుడు, తొలి ముఖ్యమంత్రి కెసిఆర్‌ను కలవటం అదృష్టం అని, భవిష్యత్తులో మళ్లీ వారిని ముఖ్యమంత్రిగా చూస్తామని, ప్రజలందరూ బిఆర్ఎస్ వైపు చూస్తున్నారని, వచ్చే ఎన్నికల్లో పార్టీ గెలుపు కాయం అని ధీమా వ్యక్తం చేశారు. ఆయన వెంట జిల్లా బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

## చలివేంద్రం ప్రారంభం



**ప్రజాపక్షం/ఇల్లందకుంట :** వేసవి తీవ్రత రోజురోజుకూ పెరుగుతున్న నేపథ్యంలో ప్రజలకు చలివేంద్రాన్ని ఏర్పాటు చేశారు. సర్పంచ్ దార సురేష్ ఆధ్వర్యంలో ఇల్లందకుంట ఎమ్మార్వో కార్యాలయం వద్ద చలివేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ దార సురేష్ మాట్లాడుతూ, ఎండల తీవ్రత వల్ల ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. ముఖ్యంగా కార్యాలయాలకు వచ్చే వృద్ధులు, మహిళలు, సాధారణ ప్రజలకు తాగునీటి సౌకర్యం కల్పించడం అత్యంత అవసరమని చెప్పారు. అందుకే చల్లని తాగునీరు అందుబాటులో ఉండేలా ఈ చలివేంద్రాన్ని ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో కార్యాలయ సిబ్బంది, స్థానిక ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## ఫార్మా కంపెనీలో జాబ్ మేళా

**ప్రజాపక్షం/చొప్పదండి:** పట్టణంలోని శ్రీచైతన్య జూనియర్ కళాశాలలో ఈ నెల 22న హెటిరో ఫార్మా కంపెనీకి ఉద్యోగ మేళా నిర్వహిస్తున్నట్లు కళాశాల యాజమాన్యం పేర్కొంది. ఈ జాబ్ మేళాకు 2024, 2025లో ఇంటర్‌లో ఎంపిసి, బైపిసి పూర్తి చేసి 55 శాతం పొందిన విద్యార్థులు అర్హులని పేర్కొన్నారు. ఆసక్తి కలవారు ఈ నెల 23న ఉదయం 9 గంటలకు తమ వెంట ఆధార్ కార్డు, పాస్‌పోర్టు సైజ్ ఫోటో, ఎస్ఎస్‌సి, ఇంటర్ పాస్ అయిన ధృవీకరణ పత్రాలు తీసుకురావాలని సూచించారు.

## పేదింటి బిడ్డల పెళ్లిళ్లకు సర్పంచ్ భరోసా

### రూ. 10 వేల ఆర్థిక సాయం

**ప్రజాపక్షం/ముత్తారం :** పేద కుటుంబాల్లో ఆడబిడ్డల పెళ్లిళ్లు భారం కాకూడదనే ఉద్దే



శంతో పెద్దపల్లి జిల్లా ముత్తారం మండలం ఓడేడు గ్రామ సర్పంచ్ పోతుపెద్ది కవిత కిషన్ రెడ్డి తీసుకున్న నిర్ణయం అందరి ప్రశంసలు అందుకుంటోంది. నిరుపేద కుటుంబాలకు అండగా నిలవడమే లక్ష్యంగా సర్పంచ్ కవిత కిషన్ రెడ్డి ఒక వినూత్న పథకాన్ని రూపొందించారు.ఓడేడ్ గ్రామంలోని నిరుపేద కుటుంబాల్లో జరిగే ప్రతి ఆడబిడ్డ పెళ్లికి తన వంతుగా రూ. 10,016 నగదును ఆర్థిక సాయంగా అందిస్తూ మానవత్వాన్ని చాటుకుంటున్నారు. కేవలం మాటలకే పరిమితం కాకుండా, ఇప్పటి వరకు దాదాపు 15 మంది నిరుపేద యువతుల వివాహాలకు ఈ సహాయాన్ని అందజేసి ఆ కుటుంబాల్లో కొండంత భరోసాను నింపారు. ప్రభుత్వ పథకాలతో సంబంధం లేకుండా వ్యక్తిగత చొరవతో ఈ సాయం అందిస్తున్నారు. ఇప్పటివరకు 15 నిరుపేద కుటుంబాలకు ఈ ప్రయోజనం చేకూరింది.సర్పంచ్ చేస్తున్న ఈ సామాజిక సేవపై గ్రామస్థులు, స్థానిక నాయకులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఆడబిడ్డ పెళ్లి ఏ పేద తండ్రికి భారం కాకూడదనేదే నా సంకల్పం. నా॥ శక్తి మేరకు ఈ సాయాన్ని కొనసాగిస్తాను అని సర్పంచ్ కవిత కిషన్ రెడ్డి ఈ సందర్భంగా తెలియజేశారు. ఇటువంటి కార్యక్రమాలు ఇతర ప్రజాప్రతినిధులకు ఆదర్శంగా నిలుస్తున్నాయి.

## కలిసికట్టుగా పనిచేస్తే అభివృద్ధిలో ముందుంటాం

### కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్



**ప్రజాపక్షం/కొత్తపల్లి:** రాజకీయాలు, పార్టీలకు అతీతంగా కలిసికట్టుగా పనిచేస్తే కరీంనగర్ అభివృద్ధి అడ్డుకునే నాథుడే ఉండబోరని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ అన్నారు. కరీంనగర్ కార్పొరేషన్ పరిధిలో మెయిన్ రోడ్ల నిర్మాణం పూర్తయ్యిందన్నారు. ఇకపై గల్లీ గల్లీలో గుంతలు పడ్డ రోడ్లపై దృష్టి సారిస్తామన్నారు. అతి త్వరలోనే గల్లీల్లో నూతన రోడ్లను నిర్మిస్తామని వెల్లడించారు. కరీంనగర్‌లోని కొత్తపల్లి, తీగలగుట్టపల్లి, రేకుర్తి చెరువులను అమృత్ నిధులతో పునరుద్దరించి మినీ పర్యాటక కేంద్రాలుగా తీర్చిదిద్దుతామని తెలిపారు. సోమవారం కరీంనగర్ కార్పోరేషన్ మేయర్ కొలగాని శ్రీనివాస్, డిప్యూటీ మేయర్ సునీల్‌రావు, సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ ప్రపుల్ దేశాయ్, పలువురు బిజెపి కార్పోరేటర్లతో కలిసి తీగలగుట్టపల్లి, కొత్తపల్లి చెరువుల పునరుద్దరణ పనులకు కేంద్ర మంత్రి బండి సంజయ్ శంకుస్థాపన చేశారు. ఆయా చెరువుల చుట్టూ అధికారులు, మేయర్, డిప్యూటీ మేయర్లతో కలిసి కలియ తిరిగారు. అమృత్ 2 కింద విడుదలైన కేంద్ర నిధులతో చేపట్టబోయే పనులపై ఆరా తీశారు. అనంతరం మాట్లాడుతూ కరీంనగర్ కార్పోరేషన్‌లో అభివృద్ధి పనుల్లో భాగంగా కేంద్ర ప్రభుత్వం విడుదల చేసిన అమృత్ 2 నిధులతో తీగలగుట్టపల్లి, కొత్తపల్లి, రేకుర్తి చెరువుల పునరుజ్జీవం కోసం రూ.5.82 కోట్ల నిధులు విడుదలయ్యాయన్నారు. నిమజ్జనోత్సవాలకు ఇబ్బందులు లేకుండా చెరువులను పునరుద్దరిస్తామన్నారు. చెరువు చుట్టూ బండ్ నిర్మించడంతో పాటు అందంగా తీర్చిదిద్దుతామన్నారు. కేంద్రం నుంచి నిధులు తీసుకొస్తామని, రాష్ట్రం నుంచి నిధులు రాబట్టి తిరుగులేని అభివృద్ధి సాధిస్తామన్నారు. కార్యక్రమంలో మేయర్ కొలగాని శ్రీనివాస్, డిప్యూటీ మేయర్ సునీల్ రావు, సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ ప్రపుల్ దేశాయ్, బిజెపి కార్పోరేటర్ రైతులు వేముల కవిత చంద్రశేఖర్, వాసాల రమేష్ తదితరులున్నారు.

## వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం



**ప్రజాపక్షం/కొత్తపల్లి:** తెలంగాణలో దళారీ వ్యవస్థను ప్రభుత్వమే ప్రోత్సహిస్తుందని మాజీ మంత్రి, కరీంనగర్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్ అన్నారు. కొత్తపల్లి మండలంలోని మల్కాపూర్ గ్రామంలో సోమవారం ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని స్థానిక నాయకులతో కలిసి ప్రారంభించారు. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతూ పంట మార్పిడి చేయాలని చెబుతున్న ప్రభుత్వమే పంట మార్పిడిలో భాగంగా సాగు చేసిన మొక్కొజొన్న కొనుగోలు చేసేందుకు రైతులను ఇబ్బందులు పెడుతుందని ఆరోపించారు. కొనుగోలు కేంద్రాల్లో రైతుల కోసం ఏర్పాటు చేసిన సౌకర్యాలను పరిశీలించిన ఆయన తీసుకోవాల్సిన చర్యలపై అధికారులకు పలు సూచనలు చేశారు. పంట మార్పిడితో భూమి సారమవుతుందని, ప్రత్యామ్నాయమైన పంటలతో దిగుబడి పెరుగుతుందన్నారు. జిల్లాలో చొప్పదండి, మానకొండూర్ నియోజకవర్గాల్లో తప్ప కరీంనగర్ నియోజకవర్గంలో కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయలేదన్నారు. కొనుగోలు కేంద్రాల ఏర్పాటు కోసం ఎండితో మాట్లాడితే ఇప్పుడు ఏర్పాటు చేసేందుకు ముందుకు వచ్చారన్నారు. కరీంనగర్ నియోజకవర్గంలో సుమారు 3 వేల ఎకరాల్లో మొక్కజొన్నను సాగు చేశారని , సాగుకు అనుగుణంగా ఒకటి కరీంనగర్ అగ్రికల్చర్ మార్కెట్‌లో, మరొకటి కొత్తపల్లి మండలం మల్కాపూర్‌లో ఏర్పాటు చేసే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలన్నారు. ఎకరాకు 40 క్వింటాళ్లు దిగుబడి వచ్చే మొక్కజొన్నను ఎకరానికి కేవలం 25 క్వింటాళ్లు మాత్రమే కొనుగోలు చేస్తామని ప్రభుత్వం చెప్పడాన్ని తప్పుపట్టారు. దళారులకు అమ్ముకుంటే క్వింటాలుకు రూ.1800 మాత్రమే చెల్లిస్తున్నారని, ఒక్కో క్వింటాలుపై ఆరువందల రూపాయలు నష్టపోతారన్నారన్నా రు. చివరి గింజ వరకు కొనుగోలు కేంద్రాన్ని నడిపించాల్సిందేనని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో కార్పొరేటర్లు సుదగోని మాధవి కృష్ణగౌడ్, మాజీ మేయర్ రవీందర్ సిం గ్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ రెడ్డవేణి మధు, సర్పంచ్ పెంచాల ఆంజనేయులు, మాజీ వైస్ ఎంపిపి తిరుపతి నాయక్, మాజీ ఉపసర్పంచ్ సంపత్‌రావు తదితరులున్నా రు.

## అలయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత హెల్త్ క్యాంప్



**ప్రజాపక్షం/కరీంనగర్‌టౌన్:** వాసుదేవ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్, అలయన్స్ క్లబ్ ఇంటర్నేషనల్ ఆధ్వర్యంలో మెగా ఉచిత హెల్త్ క్యాంపు నిర్వహించారు. అందులో భాగంగా ఉచితంగా లివర్ ఫంక్షన్ టెస్టులు నిర్వహించగా సుమారు 100 మంది రోగులు క్యాంపులో పాల్గొన్నారు. వీరిలో 56 మంది రోగులకు ఉచిత సీరం ఎల్ఎఫ్‌టి పరీక్షలు చేశారు. ఈ పరీక్షల ద్వారా ముగ్గురు పచ్చకామెర్ల రోగులను గుర్తించారు. ఈ సందర్భంగా డాక్టర్ ఎలగందుల శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం ఏప్రిల్ 19న జరుపుకునే వరల్డ్ లివర్ డే సందర్భంగా ఈ క్యాంపును ఈ నెల 20న నిర్వహించినట్లు తెలిపారు. అదనంగా త్వరలో లివర్ ఫైబ్రోస్కాన్ సౌకర్యాన్ని అందుబాటులోకి తీసుకువస్తామని తెలిపారు. ( కార్యక్రమంలో అలయన్స్ క్లబ్ నాయకులు డాక్టర్ ఎలగందుల శ్రీనివాస్, ఇంజనీర్ కోల అన్నారెడ్డి, జిల్లా గవర్నర్ కొంజర్ల మహేష్, సుద్దపెల్లి ప్రసాద్, విద్యాసాగర్ రెడ్డి, పుల్లాల శ్యామ్, ఆబ్కారీ శాఖ ఎస్ఐ గొర్ల రాజేష్, కానిస్టేబుల్ జీవన్, నాగేశ్వర్, కుమారస్వామి, అచీవర్స్ వెంకటేశ్వర్లు, నాగరాజు, సుధాకర్, టీవి రావు, ఆంజనేయులు తదితరులున్నారు.

## ప్రజావాణి దరఖాస్తులను పెండింగ్‌లో ఉంచొద్దు

**ప్రజాపక్షం/కరీంనగర్ :** ప్రజావాణి దరఖాస్తులను పెండింగ్ లో ఉంచకుండా క్షేత్రస్థాయిలో పరిశీలించి సత్వరం పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా.. వివిధ శాఖల అధికారులను దేశించారు. సోమవారం కలెక్టరేట్ ఆడిటోరియంలో ప్రజావాణి నిర్వహించారు. అదనపు కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే (స్థానిక సంస్థలు), ఆర్డీవోలు రమేష్ బాబు, మహేశ్వర్ తో కలిసి ప్రజల నుంచి ఫిర్యాదులు, వినతులు స్వీకరించారు. ప్రజావాణి కి మొత్తం 238 దరఖాస్తులు రాగా.. అత్యధికంగా కరీంనగర్ నగరపాలిక సంస్థ నుంచి 59 వచ్చాయి. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.



## బసవేశ్వరుడు గొప్ప సంఘ సంస్కర్త



**ప్రజాపక్షం/కరీంనగర్ :** వందల ఏళ్ల కిందటే కుల, లింగ, వర్ణ వివక్షకు వ్యతిరేకంగా పోరాడి, తన బోధనలతో ప్రజల్ని చైతన్యవంతుల్ని చేసిన మహనీయుడు, గొప్ప సంఘసంస్కర్త బసవేశ్వరుడని జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా పేర్కొన్నారు. సోమవారం కరీంనగర్ కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాలులో బసవేశ్వరుడి జయంతి నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి జిల్లా కలెక్టర్ సహా ఇతర అధికారులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. కలెక్టర్ మాట్లాడుతూ బసవేశ్వరుడు చెప్పినట్లు విద్య ను నమ్ముకుని మనమంతా ముందుకు సాగాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో మహేశ్వర్, జిల్లా బీసీ అభివృద్ధి అధికారి అనిల్ ప్రకాష్, ఉన్నత అధికారులు, వీరశైవ లింగాయత్ ల సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు న్యాలమడుగు శంకరయ్య, 9వ డివిజన్ కార్పొరేటర్ పడిశెట్టి వసంత లక్ష్మి భూమయ్య, లుక్క రాజేశం గాజుల స్వప్న కరుణాకర్ అంజయ్య ఆంజనేయులు, బాకం సంతోష్, రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

## సమ్మర్ డ్యాన్స్ క్యాంప్ ప్రారంభం



**ప్రజాపక్షం/జమ్మికుంట:** స్కూల్స్ కాలేజీలు వేసవి సెలవుల సందర్భంగా ఆశిష్ స్కూల్ ఆఫ్ డాన్స్ ఆధ్వర్యంలో సోమవారం సమ్మర్ డాన్స్ క్యాంపును సోమవారం జమ్మికుంట పట్టణంలోని కృష్ణ కాలనీలో స టౌన్ సిఐ రామకృష్ణ గౌడ్ ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా సీఐ రామకృష్ణ గౌడ్ మాట్లాడుతూ ఆశిష్ స్కూల్ ఆఫ్ డాన్స్ అధినేత బూడిద ఆశిష్ రంగంలో వందలాది సినిమాలకు అసిస్టెంట్ కొరియోగ్రాఫర్ గా పనిచేసిన గొప్ప అనుభవం ఉందని అభినందిస్తూ శుభాకాంక్షలు తెలియజేశారు. అదే విధంగా విద్యార్థిని, విద్యార్థులు వేసవి సెలవులను వేసవి బావులలో ఈతలకు ఎందరో ప్రాణాలు కోల్పోతున్నారని, మొబైల్ ఫోన్ల పట్ల ఆకర్షితులు కాకుండా సన్మార్గంలో వెళ్లేందుకు క్రమశిక్షణతో కూడిన చదువుతో పాటు డాన్స్ కళ స్నేహభావాన్ని పెంపొందించడానికి శారీరక మానసిక ఉల్లాసానికి డ్యాన్స్ దోహదపడుతుందని కొనియాడారు. ఈ కార్యక్రమంలో అతిథులు జమ్మికుంట మున్సిపల్ కమిషనర్ మహమ్మద్ ఆయాజ్, డాక్టర్ అంబాల ప్రభాకర్, కౌన్సిలర్ శీలం శ్రీను, చెంచు రమా, తిరుపతి, కాంగ్రెస్ నాయకులు సాయిని రవి, సుంకరి రమేష్, గడ్డం దిక్షిత్, వడ్లకొండ రమేష్, పాతకాల ప్రవీణ్, ఇమ్మడి సతీష్, మంద వేణు, దొడ్డే సదానందం తదితరులు పాల్గొన్నారు.

## కోరపల్లి పాఠశాలలో ఆకతాయిల హల్చల్



**ప్రజాపక్షం/జమ్మికుంట :** కరీంనగర్ జిల్లా జమ్మికుంట మండలం కోరపల్లి గ్రామం లోని ప్రాథమిక పాఠశాలల లో గత రాత్రి ఆకతాయిలు హల్చల్ చేశారు. పాఠశాల తాళాలు పగులగొట్టి క్లాస్ రూమ్స్ లో ఉన్న సామాగ్రి తో పాటు టీచింగ్ మెటీరియల్ ను ధ్వంసం చేశారు. సోమవారం ఉదయం పాఠశాలకు వచ్చిన సిబ్బంది తాళాలు పగులగొట్టి క్లాస్ రూమ్స్ లో సామాగ్రి ధ్వంసం అయి ఉండడం తో స్థానిక పోలీసులకు సమాచారం అందించారు. కొంత మంది గంజాయి మత్తులో ఈ అరాచకం సృష్టించి ఉంటారని విద్యార్థులకు ఎంతో ఉపయోగపడే టీచింగ్ మెటీరియల్ ధ్వంసం చేశారని వారి పై కఠిన చర్యలు తీసుకోవాలని ఉపాధ్యాయులు, స్థానికులు కోరుతున్నారు.

## పాఠశాలలో పారిశుద్ధ్యం, నాణ్యమైన భోజనంపై ప్రత్యేక దృష్టి-కలెక్టర్

**ప్రజాపక్షం/జనగామ:** పాఠశాలలో పారిశుద్ధ్యం, నాణ్యమైన భోజనంపై ప్రత్యేక దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝూ అన్నారు. 99 రోజుల ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా సోమవారం నుంచి సంక్షేమ వారో త్సవాల నేపథ్యంలో మొదటి రోజున సంక్షేమ పాఠశాలలు, వసతి గృహాల వంట గదులు, పరిశుభ్రత, పారిశుద్ధ్య నిర్వహణ, ఇతర వాటిపై జిల్లా కేంద్రంలో గల మహాత్మ జ్యోతిరావు పూలే గురుకుల బాలుర పాఠశాలను కలెక్టర్ సందర్శించి ఆకస్మికంగా తనిఖీ చేపట్టారు. ఈ తనిఖీలో అధికారులు సైదయ్య, రాజ్‌కుమార్, ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.

## ఎస్సీ వసతి గృహాన్ని సందర్శించిన తహసీల్దార్

**ప్రజాపక్షం/బెజ్జంకి:** మండల కేంద్రంలోని ఎస్సీ బాలుర వసతి గృహన్ని జిల్లా కలెక్టర్ కె.హైమావతి ఆదేశాల మేరకు సోమవారం ఎస్సీ వసతి గృహన్ని తహశీల్దార్ శ్రీకాంత్,బీసి వసతి గృహన్ని ఎంపిడివో ప్రవీణ్‌లు సందర్శించారు. ఈ సంధర్భంగా వసతి గృహంలోని పరిసరాలను వసతులను పరిశీలించారు.విద్యార్థులకు మెను ప్రకారం నాణ్యమైన భోజనాన్ని అందించాలని సిబ్బందికి సూచించారు.

## గాగిల్లాపూర్‌లో పోచమ్మ తల్లి విగ్రహ పునఃప్రతిష్ట..

**ప్రజాపక్షం/బెజ్జంకి:** మండల పరిధిలోని గాగిల్లాపూర్ గ్రామంలో సోమవారం గ్రామ దేవతైన పోచమ్మ తల్లి విగ్రహన్ని పునఃప్రతిష్టను గ్రామస్తుల ఆధ్వర్యంలో భక్తి శ్రద్దలతో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి స్థానిక ఎంల్‌ఏ డా. కవ్వంపల్లి సత్యనారాయణ ముఖ్య అతిథిగా హజరుకాగా సర్పంచ్ ఎర్రల జానకి రాజు, ఆలయ ప్రధాన అర్చకులు పూర్ణ కుంభంతో స్వాగతం పలికారు.అనంతరం అమ్మవారిని దర్శించుకోని పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఏఎంసి చైర్మెన్ పులి కృష్ణ, కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షులు ముక్కీస రత్నాకర్ రెడ్డి, ప్రభాకర్, వార్డు సభ్యులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## ఎల్‌పిజి అత్యవసర పరిస్థితుల నిర్వహణపై మాక్ డ్రిల్

**ప్రజాపక్షం/కమలాపూర్‌:** తెలంగాణ ఫ్యాక్టరీల శాఖ ఆదేశాల మేరకు ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా హెచ్‌పిసిఎల్ కమలాపూర్ ప్లాంట్ లో ఎల్‌పిజి అత్యవసర పరిస్థితుల నిర్వహణ పై మాక్ డ్రిల్ విజయవంతంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ.... అత్యవసర పరిస్థితుల్లో స్పందన, సమన్వయం, భద్రతా చర్యలను పరిక్షించడం ఈ డ్రిల్ ముఖ్య ఉద్దేశ్యమని తెలిపారు. ఈ కార్యక్రమం హెచ్‌పిసిఎల్ కమలాపూర్ ప్లాంట్ టీమ్, ఆర్‌సి ప్రతాప్, ప్లాంట్ మేనేజర్ అభివ్ పాండే, సేఫ్టీ ఆఫీసర్ బాచలి తిరుపతి, డిప్యూటి చీఫ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ ఫ్యాక్టరీస్ ఎం. వెంకన్న సమక్షంలో నిర్వహించారు. కమలాపూర్ ఎస్ఐ మధు, ఫైర్ ఆఫీసర్ దిలీప్, హన్మకొండ ఫైర్ బ్రిగేడ్, కమలాపూర్ పోలీస్ శాఖ, కమలాపూర్, పంగిడిపల్లి సర్పంచులు పాల్గొన్నారు.

# పొద్దు తిరుగుడు పంటను తక్షనమే కొనుగోలు చేయాలి

### సిపిఎం మండల కార్యదర్శి తిప్పారపు శ్రీనివాస్



**ప్రజాపక్షం/బెజ్జంకి:** పొద్దు తిరుగుడు పంటను తక్షనమే కొనుగోలు చేయాలని సిపిఎం మండల కార్యదర్శి తిప్పారపు శ్రీనివాస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.సోమవారం మండల కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ యార్డులో సిపిఎం బృందం పర్యటించి రైతులతో మాట్లాడి సమస్యలను అడిగి తెలుసుకున్నారు.అనంతరం ఈ సంధర్భంగా వారు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం సిద్దిపేట జిల్లాకు కేటాయించిన కోటా పూర్తయిందని కొనుగోలు నిలిపి వేయడంతో రైతులు తీవ్ర అందోళన చేందుతున్నారని అన్నారు.మండలంలోని ఆయా గ్రామాల్లో రైతులు వందల ఎకరాల్లో పొద్దు తిరుగుడు పంటను సాగు చేశారని పెద్ద మొత్తంలో పంట కోత దశలో ఉందని ప్రస్తుతానికి కొంత మేరకు మాత్రమే మార్కెట్‌కు తసుకొచ్చారని అన్నారు.వెంటనే సంబంధిత జిల్లా అధికారులు రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి పొద్దు తిరుగుడు రైతుల సమస్యలను తీసుకెళ్ళి తక్షనమే కొనుగోలు చేసే విధంగా చర్యలు తీసుకునేందుకు కృషి చేయాలని అన్నారు.ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కమిటీ సభ్యులు సంఘ ఎల్లయ్య, బోనగిరి లింగం,రైతులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యా సదస్సును విజయవంతం చేయండి

### టిపిటిఎఫ్ అధ్యక్షులు సత్యానారాయణ



**ప్రజాపక్షం/జగదేవ్‌పూర్:** తెలంగాణ ప్రోగ్రెస్ టీచర్స్ ఫేడరేషన్(టిపిటిఎఫ్) ఆధ్వర్యంలో ఎప్రిల్ 20న నిర్వహించనున్న విద్యా సదస్సును విజయవంతం చేయాలని జగదేవ్‌పూర్ మండల అధ్యక్షులు సత్తయ్య పిలుపునిచ్చారు. సోమవారం జగదేవ్‌పూర్‌లో ఎంఈఒతో కలిసి కరపత్రం, వాల్‌పోస్టర్ విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎప్రిల్ 20న హైదరాబాద్ లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో నిర్వహించే ఈ కార్యక్రమానికి ఉపాధ్యాయులు, విద్యార్థులు, వాద్యాభిమానులు అధిక సంఖ్యలో సజరై సదస్సును విజయవంతం చేయాలని వారు విజ్ఞప్తి చేశారు. సమర శిలతత్వాన్ని చాటుకుందాంవిద్యా సమానత్వం సాధిద్దాం అనే నినాదంతో ఈ సదస్సు జరుగుతుందన్నారు. విద్యారంగ సమస్యలతో పాటు సామాజిక సమస్యల పరిష్కారం కోసం ఉపాధ్యాయులు నిరంతరం పోరాటాలు చేస్తున్నారని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరికి నాణ్యమైన, ఉచిత, సమాన విద్య అందించడం ప్రభుత్వ బాధ్యత అని,కామన్ స్కూల్ విధానం అమలు చేయాల్సిన అవసరం ఉందని వారు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా డాక్టర్ కె. నవీన్ నికోల ఐఏఎస్, ప్రొఫెసర్ కొదండరాం పాల్గొంటారని తెలిపారు.

# రైతు కష్టానికి గిట్టుబాటు ధర కల్పించడమే ప్రభుత్వ లక్ష్యం

### ధూల్మిట్ట సర్పంచ్ గునుకుల లీల జగన్‌మోహన్ రెడ్డి



**ప్రజాపక్షం/మద్దూరు/ధూల్మిట్ట :** రైతులకు గిట్టుబాటు ధర కల్పిస్తూ భరోసా ఇవ్వడమే ప్రభుత్వ లక్ష్యమని, ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల ద్వారనే రైతులు పండించిన చివరి గింజ వరకు వడ్ల కొనుగోలు చేస్తారని ధూల్మిట్ట తహశీల్ధార్ ఎర్రోళ్ల శ్యామ్, ధూల్మిట్ట గ్రామ సర్పంచ్ గునుకుల లీలా జగన్‌మోహన్ రెడ్డి, ఉప సర్పంచ్ తుషాలపురం రాజు అన్నారు. సోమవారం ధూల్మిట్ట గ్రామంలో వడ్ల కొనుగోలు కేంద్రాన్ని గ్రామ రైతులతో పాటుగా నాయకులతో కలసి సర్పంచ్ లీలా జగన్‌మోహన్ రెడ్డి, మరియు తహశీల్ధార్ ఎర్రోళ్ల శ్యామ్‌లు ప్రారంభించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ, దలారులతో నష్టం పోతున్న రైతులకు, ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేద్రాలు ద్వార అమ్ముకొవడంతో లాభాలు పోందవచ్చని తెలిపారు. ఊరూరా ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేస్తూ, రైతులు పండించిన చివరి గింజ వరకు కొనుగోలు చేసే విధంగా రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిందని, సామాన్య రైతులకు ప్రభుత్వం అంధించే ఫలాలను పూర్తి స్థాయిలో అందేవిధంగా కృషిచేస్తామని వారుఅన్నారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి మద్దూరు మండల రైతు సహకార సంఘం మాజీ చైర్మన్ నాగిళ్ల తిరుపతిరెడ్డి, బిఆర్ఎస్ ధూల్మిట్ట గ్రామశాఖ అధ్యక్షులు స్వర్గం లక్ష్మయ్య, ధూల్మిట్ట మండల శాఖ మైనార్టీ సెల్ అధ్యక్షులు ఎండి. రఫి, కాగ్రెస్ పార్టీ ధూల్మిట్ట గ్రామ శాఖ అధ్యక్షులు చెప్యాల అనిల్ గౌడ్, గ్రామ పంచాయితీ వార్డు సభ్యులు ఆలేటి లత లక్ష్మారెడ్డి, మన్నే కవిత రాజేందర్‌తో పాటుగా ధూల్మిట్ట మండల కాంగ్రెస్, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు మరియూ యూత్ నాయకులు, సోసైటి, ఐకెపి అధికారులు, వార్డు సభ్యులతో పాటుగా రైతులు తదితరులు పాల్గొన్నారు.

# బసవేశ్వర సేవలు స్పూర్తిదాయకం



**ప్రజాపక్షం/భూపాలపల్లి :** శ్రీ మహాత్మ బసవేశ్వర సేవలు నేటి సమాజానికి స్పూర్తిదాయకమని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు కొనియాడారు. శ్రీ మహాత్మ బసవేశ్వర 892వ యంతి కార్యక్రమాన్ని సోమవారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్‌లో జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి భూపాలపల్లి శాసన సభ్యులు గండ్ర సత్యనారాయణ రావు ముఖ్య అతిథిగా హాజరై, మహాత్మ బసవేశ్వర జీవితం, సూత్రాలు, సమానత్వం, సామాజిక న్యాయం పై చేసిన కృషిని కొనియాడారు. సమాజంలోని అన్ని వర్గాల అభివృద్ధికి ఆయన చూపిన మార్గం స్పూర్తిదాయకమని పేర్కొన్నారు. ఈ సందర్భంగా మహాత్మ బసవేశ్వర చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి, ఆయన ఆశయాలను కొనసాగించేందుకు కట్టుబడి పనిచేయాలని ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ బుర్రా కొమురయ్య, బిసి సంక్షేమ అధికారి ఇందిర, సహాయ వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి క్రాంతి కిరణ్ బీసీ సంఘాల ప్రతినిధులు కంపాటి రాజయ్య, శ్రీనివాస్, రుద్ర శెట్టి యుగేందర్, మాటూరి మంజుల, శివ దర్శ నం, సతీష్ తదితరులు మరియు జిల్లాలోని వివిధ బీసీ సంఘాల ప్రతినిధులు, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రజావాణి ఆర్జీలను సత్వరమే పరిష్కరించాలి-కలెక్టర్



**ప్రజాపక్షం/జనగామ:** ప్రజావాణిలో వివిధ సమస్యలతో వచ్చే ప్రజల ఆర్జీలను సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝూ అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లోని కాన్ఫరెన్స్‌హాల్‌లో నిర్వహించిన ప్రజావాణిలో జేసి బెన్హాలోమ్‌తో కలిసి జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝూ ఫిర్యాదులను స్వీకరించి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన 224 ఆర్జీలను స్వీకరించారు. వచ్చిన దరఖాస్తులను సంబంధిత శాఖల అధికారులకు కెటాయిస్తూ ప్రజా సమస్యలపై తగిన చర్యలు తీసుకుని, త్వరితగతిన పరిష్కరించేందుకు కృషి చేయాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవోలు గోపిరాం, వెంకన్న, శ్రీనివాస్‌గౌడ్, డిఎంహెచ్ఒ మల్లిఖర్జున రావు, అధికారులు నరసింహ, అనిత పాల్గొన్నారు.

## కొనుగోలు కేంద్రాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలి



### సర్పంచ్ బైర మానస రాజేందర్

**ప్రజాపక్షం/బెజ్జంకి:** ప్రభుత్వం ఏర్పాటు చేసిన వరి దాన్యం కొనుగోలు కేంద్రాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని సర్పంచ్ బైర మానస రాజేందర్ అన్నారు. ఎమ్మెల్యే డా.కవ్వంపల్లి సత్యనారానయణ ఆదేశాల మేరకు సోమవారం మండల పరిధిలోని దాచారం గ్రామంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సంధర్భంగా వారు మాట్లాడుతూ రైతులు దళారులను నమ్మి మోసపోకుండా ధాన్యాన్ని కొనుగోలు కేంద్రంలో విక్రయించి కనీస మద్దతును పొందాలని అన్నారు.వరి దాన్యం కొనుగోలు కేంద్రాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అనంతరం ఉపాధి హామీ పనుల కింద గ్రామంలోని దయ్యాల కుంట చెరువు ఫీడర్ చానల్ పనులను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షులు ముక్కీస రత్నాకర్ రెడ్డి, ఎఎంపి వైస్ చైర్మెన్ శ్రీనివాస్ రెడ్డి, ఉప సర్పంచ్ దీటి బాల్‌నర్సు, వార్డు సభ్యులు, రైతులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## జగదేవ్‌పూర్‌లో చలి వేంద్రం ప్రారంభం



**ప్రజాపక్షం/జగదేవ్‌పూర్:** మండల కేంద్రమైన జగదేవ్‌పూర్‌లో మహిళ కాంగ్రెస్ నాయకురాలు ఇమ్మడి శివలక్ష్మి జహంగీర్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రంను డిసిసి అధ్యక్షులు అంక్షరెడ్డి సోమవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎఎంసి చైర్మన్ నరేందర్‌రెడ్డి, పార్టీ అధ్యక్షులు రవీందర్‌రడ్డి,స్థానిక సర్పంచ్ పనగట్ల శ్రీనివాస్‌గౌడ్, సాన్థిక నాయకులు నర్సింహారెడ్డి, అమరరాము, దయాకర్‌రెడ్డి, హన్మంతరెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, మల్లేశం, ఆంజనేయులు, నర్సింలు,కరుణాకర్ తదితరులు పాల్గొన్నారు.